## ఓట్ చోరీపై హైడ్రోజన్

# బాంబు పేలుస్తా...

**పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు**

**మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు**



వివరాలు 2లో

# DD9 వార్త


తెలుగు దినపత్రిక

DD9 వార్త & పత్రికకు
CHANNEL
ఈ క్రింద సూచించిన ప్రాంతాలకు
విలేకరులు కావలెను
కూకట్ పల్లి | పటాన్ చెరు | ఎల్ బి నగర్ | మెదక్ | చార్మినార్ | అల్వాల్ | ఖైరతాబాద్ | మోండా | బంజారాహిల్స్ | శ్రీనగర్ కాలని | మియాపూర్ | కంటోన్మెంట్ | గజ్వేల్ | హిమాయత్ నగర్ | గోల్‌నాక | శేరిలింగంపల్లి | నార్సింగ్ | వివేక్ నగర్ | కుత్బుల్లాపూర్ | పేట్ బషీరాబాద్ | నాచారం | సికింద్రాబాద్
Call: 7013974008
DD9 VARTHA

www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 27 | మంగళవారం, సెప్టెంబర్ 02, 2025 , | పేజీలు - 12 | వెల : 3/-

# అల్లుడు దెబ్బ అదుర్స్







- సిబిఐ తో బిఆర్ఎస్ బెదుర్స్
- వ్యూహాత్మకంగా కాంగ్రెస్
- కవిత దెబ్బకు షాక్ లో హరీష్
- ఇరకాటంలో ట్రబుల్ షూటర్
- కారు పార్టీని కకావికలం చేసిన రేవంత్

**రేవంత్ ప్రభుత్వం తీసుకున్న ఒక్క నిర్ణయం కారు పార్టీని కకావికలం చేసేసింది. కల్వకుంట్ల సంస్థానంలో కల్లోలం రేపింది.. కాళేశ్వరం కమిషన్ పై అసెంబ్లీలో వాడిగా వేడిగా చర్చలు జరుగుతున్న సమయంలో కెసిఆర్ కూతురు కవిత చేసిన వ్యాఖ్యలతో బిఆర్ఎస్ పార్టీ బట్టలూడ దీ సినట్లయితే.. కాళేశ్వరం అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ లక్ష్యంగా పావులు కదుపుతున్న నేపథ్యంలో ఆయన కూతురే అవినీతి వెనుక ఉన్న బీఆర్ఎస్ పెద్దల పేర్లను నేరుగా ప్రస్తావించడం రాజకీయ కల్లోలానికి వేదికగా మారింది. కుండబద్దలు కొట్టినట్లుగా ఎమ్మెల్సీ కవిత చెప్పిన కొన్ని విషయాలు కాళేశ్వరంలో జరిగిన అవినీతిని చెప్పకనే చెప్పినట్లయింది**

**డిడి9 వార్త పొలిటికల్ బ్యూరో**

కాళేశ్వరంలో అవినీతి నిజమేనంటూ ఖరాఖండిగా చెప్పేశారు కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. బిఆర్ఎస్ నేతలు జేబులు నింపుకోవడానికే కాళేశ్వరాన్ని నిర్మించారంటూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి







చెప్పుకొస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు మాటను కోట్లాది రూపాయల అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ ప్రతిపక్షంలో ఉండగానే రేవంత్ రెడ్డి తీవ్రమైన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాళేశ్వరం అవినీతిపై ఓ కమిషన్ సైతం వేసింది.. కమిషన్ సైతం అవినీతి వాస్తవమేనంటూ నివేదిక అందజేసిన నేపథ్యంలో రేవంత్ ప్రభుత్వం ఆ నివేదికను అసెంబ్లీ సాక్షిగా చర్చకు పెట్టింది.ఈ విషయమై అసెంబ్లీలో వాడి వేడి చర్చలు సాగాయి. బి ఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరంపై కమిషన్ ఇచ్చిన నివేదికను చిత్తు కాగితం అంటూ వ్యాఖ్యానిస్తూ కాళేశ్వరంలో అసలు అవినీతి జరగలేదని ఇది కేవలం రేవంత్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యేనని బల్లగుద్ది వాదించే ప్రయత్నాలు చేశారు.. అందుకు తగ్గట్టుగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం బిఆర్ఎస్ అవినీతి తంతును అసెంబ్లీ సాక్షిగానే ఎండగట్టారు.ఇరు పార్టీలు అసెంబ్లీ సాక్షిగా కాళేశ్వరం అంశంపై హద్దులు దాటి మరి ఆరోపణ చేసుకుంటూ సవాళ్లు విసురుకుంటూ ఎవరికి వారే కరెక్ట్ అనే విధంగా వాదనలు చేశారు.. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అవినీతి వ్యవహారాన్ని సీబీఐకు అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు కల్వకుంట్ల ఫ్యామిలీని కకావికలం చేసింది.

మాజీ మంత్రి బి ఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు స్వయాన అల్లుడైన హరీష్ రావుకు ఆ పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరు ఉంది. అలాంటి ట్రబుల్ షూటర్ ఇప్పుడు ట్రబుల్స్ లో పడ్డాడు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా చేపట్టిన చర్చ నేపథ్యంలో అదంతా రాజకీయ కుతంత్రమే అంటూ హరీష్ రావు ప్రభుత్వ తీరును ఎండగట్టే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు . అదే సమయంలో కెసిఆర్ కుమార్తె జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన సంచలనాత్మక వ్యాఖ్యలు అటు పార్టీతో పాటు ఇటు హరీష్ రావుని కెసిఆర్‌ని ఇరకాటంలో పడేసాయి. వచ్చే ఎన్నికల్లో అధికారం తమదే నన్న ధీమాతో రాజకీయంగా దూకుడు పెంచుతూ పోతున్న కారు పార్టీకి తాజాగా కవిత చేస్తున్న వ్యాఖ్యలు కలవరానికి గురిచేస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీలో అత్యంత ముఖ్యమైన నేతగా ఎమ్మెల్సీగా ఉన్న ఆమె కాళేశ్వరం కమిషన్ పై కాంగ్రెస్ ను ఎండగట్టడం మాని సొంతింటి తప్పునే బహిర్గతం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగించింది. కెసిఆర్ కూతురుగా కవిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి

మిగతా 2లో...



## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

**మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు**

**మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ**

**కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్, సెప్టెంబర్ 01 : మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మిగతా2లో...

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**9 నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు**

2లో

## ఎగువన వర్షాలతో భారీగా వరదలు

**మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం**

**అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష**

**అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

హైదరాబాద్, సెప్టెంబర్ 01 : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు మిగతా2లో...



## కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే...

**హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు**

**కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్ రావు**

**కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు**

**ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్, సెప్టెంబర్ 01 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే

మిగతా 2లో...



# అల్లుడు దెబ్బ అదుర్స్





(మొదటి పేజీ తరువాయి)

వాస్తవమే అన్న విషయం ప్రస్ఫుటమైనట్లుగా అర్ధమవుతుంది

**భావే కొంప ముంచాడు**

కాళేశ్వరంలో అసలు అవినీతి జరలేదని ఇదంతా కాంగ్రెస్ పార్టీ కుట్రలో భాగమే అంటూ ఓవైపు మాజీ మంత్రి హరీష్ రావు అరుస్తూ కరుస్తూ నానా తంటాలు పడుతూ ఉంటే బిఆర్ఎస్ పార్టీలోని కీలక నేత కవిత చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో హరీష్ రావును దోషిగా నిలబెట్టాయి. కాళేశ్వరం అంశాన్ని కక్ష సాధింపు చర్యగానే ప్రచారంలోకి తెచ్చేందుకు ఓవైపు హరీష్ రావు మరోవైపు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సర్వ శక్తులు ఒడ్డుతుంటే కవిత సృష్టించిన కల్లోలం కారు పార్టీని ఇరకాటంలో పెట్టేసింది. ఆమె చేసిన వ్యాఖ్యల సారాంశాన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్నట్లుగానే కాళేశ్వరంలో అవినీతి జరిగిందనేది వాస్తవమని అర్ధమవుతుంది.తన తండ్రి కెసిఆర్ మంచితనాన్ని ఆసరాగా తీసుకొని కాళేశ్వరంలో అవినీతితంతుకు వాళ్లే శ్రీకారం చుట్టారనే విషయాన్ని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారు. అప్పట్లో మంత్రిగా ఉన్న హరీష్ రావు కు ఈ అవినీతిలో మేజర్ పాత్ర ఉన్నట్లుగా ఆమె బహిరంగంగానే వెల్లడించారు.

**కెసిఆర్ ప్రజల కోసం ఆలోచిస్తే..**
**వారు మాత్రం ఆస్తులు పెంచుకునే పనిలో పడ్డారు**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పేరుతో తన తండ్రి కెసిఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం సి.బి.ఐ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో కల్వకుంట్ల కవిత ఒక్కసారిగా ఎమోషనల్ అయ్యారు. తండ్రిపై సిబిఐ విచారణ నిర్ణయంతో కలత చెందిన ఆమె కాళేశ్వరం లో జరిగిన అవినీతి తంతును వెలుగులోకి తెచ్చారు. ప్రజలకు ఏం చేయాలో అన్న ఆలోచనలతో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కెసిఆర్ తపన పడుతుండగా అదే సమయంలో మంత్రిగా ఉన్న హరీష్ రావుతో పాటు సంతోష్ రావులు ఆస్తులు పెంచుకునే పనిలో పడ్డారని బహిరంగ విమర్శలు చేశారు.. ఆ నేపథ్యంలోనే హరీష్ రావు మంత్రి పదవి నుండి తొలిగించారనే విషయాన్ని గుర్తుచేసారు,ఆ ఇద్దరి కారణంగానే తన తండ్రికి ఈ వయసులో ఇంత ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తయంటూ ఆవేదన వ్యక్తం చేశారు బిఆర్ఎస్ తనను తిట్టుకున్న పర్వాలేదని,తాను చెబుతున్నది వాస్తవం అంటూ ఆమె స్పష్టంగా వ్యాఖ్యానించారు. ఈ కుట్రలో వీరిద్దరి వెనక ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఉన్నారంటూ ఆమె సంచలన ఆరోపణ చేశారు. కాళేశ్వరంలో అవినీతిని బయటపెట్టడానికి రేవంత్ ప్రభుత్వం సిబిఐ అంశాన్ని తెరపైకి తేవడాన్ని ఆమె తప్పు పట్టారు,నిజంగా ప్రభుత్వం తలుచుకుంటే అవినీతి జరిగి ఉంటే దాన్ని బహిర్గతం చేయడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. కాళేశ్వరంలో ఇంజనీర్లుగా పనిచేసిన బడా అధికారులు కోట్లలో వెనకేసుకున్న విషయం బహిర్గతమైన నేపథ్యంలో వారిని నిజాయితీగా విచారిస్తే కాళేశ్వరం అవినీతి వెనక ఎవరున్నారనేది స్పష్టం కాదా? అంటూ ప్రశ్నించారు,రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ దిశగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు

**కవిత వ్యాఖ్యలతో బీఆర్ఎస్ ల అయోమయం**

కాళేశ్వరం అవినీతి సంబంధించి సొంత పార్టీలోనే అవినీతి తిమింగలాలు ఉన్నాయంటూ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కారు పార్టీలో కలలో లేపుతుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక చిత్తు చిత్తు కాగితం లాంటిదని కాంగ్రెస్ కక్ష సాధింపు కు తా రా?నమంటూ ఓవైపు కేటీఆర్ హరీష్ రావులు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలోనే కవిత చేసిన ఆరోపణలు టిఆర్ఎస్ కి నష్టమనే భావించాలి.. రాజకీయ చర్చలకు వేదికగా మారబోతున్న కవిత వ్యాఖ్యలు బి ఆర్ఎస్ పార్టీకి ఎలాంటి పరిస్థితులు తెస్తాయో వేచి చూడాల్సిందే కవిత వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెను పార్టీ నుంచి తప్పించాలని వాదనలు సైతం సోషల్ మీడియా ద్వారా కొందరు వ్యక్తపరుస్తున్నారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదిక వాస్తవం అనే విషయాన్ని చెప్పకనే చెప్పినట్లు గా అనిపిస్తుంది. ఏది ఏమైనా కవిత చేసిన ఆరోపణలు వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలమైన అంశంగానే భావించవచ్చు

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు.

## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా...

**పాట్నా, సెప్టెంబర్ 01 :**ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేద్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు.

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 :** స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య, విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదివితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలం గాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికా రం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాద నలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వే షన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

## కెసిఆర్ వెనక గోతులు

అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన ఎమ్మెల్యేలు

**ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం వినతి పత్రం**
**ఎస్టి నియోజకవర్గాలలో అదనపు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని అభ్యర్థన**
**ప్రజా ప్రభుత్వంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం మొదటి ప్రాధాన్యత కల్పించాలని వినతి**



**భద్రాచలం,సెప్టెంబర్1, (డిడి9 వార్త )** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సహచర ఎమ్మెల్యేలతో పాటు మర్యాదపూర్వకంగా కలిసి,గిరిజన జనాభా అధికంగా నివసంచే,ఎస్టీ నియోజకవర్గాలలో అదనపు ఇందిరమ్మ ఇళ్ళు కెటాయించాలని,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి,ప్రజా ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని,కోరుతూ వినతి పత్రం అందచేసిన భద్రాచలం నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు డా. తెల్లం. వెంకట్రావ్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క గారు,పినపాక శాసనసభ్యులు వెంకటేశ్వర్లు గారు,ఇల్లందు శాసనసభ్యులు కోరం. కనకయ్య గారు,ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు గారు తదితరులు ఉన్నారు..

## గోదావరిలో నీటి మట్టం 42.90 అడుగులు

### - మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ



**భద్రాచలం,సెప్టెంబర్1, (డిడి9 వార్త )**గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా తగ్గుముఖం పడుతోంది. సోమవారం రాత్రి 7.37 గంటలకు గోదావరిలో ప్రస్తుత నీటి మట్టం 42.90 అడుగులుగా నమోదు అయింది.నీటి మట్టం తగ్గడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక సంకేతాన్ని అధికారికంగా ఉపసంహరించారు.వర్షపాతం తగ్గడం, పైప్రాంతాల నుంచి వరద నీటి ప్రవాహం తగ్గిపోవడం వల్ల గోదావరిలో నీటి స్థాయి క్రమంగా పడిపోతున్నట్లు అధికారులు తెలిపారు.అయితే, రెండో, మూడో ప్రమాద హెచ్చరికలు ఇప్పటికే ఎత్తివేయబడిన నేపథ్యంలో, ప్రస్తుతం గోదావరిలో పరిస్థితి సాధారణ స్థాయికి చేరుకుంటోందని పేర్కొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారిక సమాచారం కోసం మాత్రమే ఆధారపడాలని రెవెన్యూ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఎగువన వర్షాలతో భారీగా వరదలు

(మొదటి పేజీ తరువాయి)


తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్య కతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికా రులకు సూచించారు. అలాగే చనిపోయిన



జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై కలెక్టర్‌కి మొరపెట్టుకున్న మొరుమూరు గిరిజనులు




దరఖాస్తు
విషయం:- 1. ఇందిరమ్మ ఇండ్లు ఫస్ట్ లిస్ట్ లో మంజూరైన అవకతవకల గూర్చి
2. ఇందిరమ్మ కమిటీల రద్దు
3. అసలైన లబ్ధి దారులకు ఇండ్లు మంజూరి కొరకు

**ములుగు, సెప్టెంబర్ 1 (డీడీ9 వార్త):** ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ములుగు జిల్లా మొరుమూరు గ్రామ పంచాయతీ గిరిజనులు జిల్లా కలెక్టర్ డివాకరా టి.ఎస్. ను సోమవారం కలిసి ఫిర్యాదు చేశారు.గ్రామస్తులు సమర్పించిన వినతిపత్రంలో, అర్హత లేని వారికి మొదటి జాబితాలో ఇళ్లు కేటాయించగా, నిజమైన లబ్ధిదారులు ఉపేక్షకు గురయ్యారని పేర్కొన్నారు. అనర్హుల పేర్లు తొలగించి, అసలైన పేదలకు, ఇళ్లు లేని గిరిజన కుటుంబాలకు తక్షణమే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలవ్వాలని, నిజమైన లబ్ధిదారులు గుర్తించాలని కోరారు ఈ కార్యక్రమం లో కుర్సం రాంబాబు ,ఉయిక సమ్మయ్య ,కోర్స గణేష్,శంకర్,సంతు,నరేష్ తదితరులు పాల్గొన్నారు .స్పందించిన జిల్లా కలెక్టర్ డివాకర్ టి.ఎస్.ఈ విషయంపై వెంటనే విచారణ జరిపి, అర్హులైన వారికి న్యాయం చేయడం కోసం చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

# 'స్థానిక' ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ**




**మంగపేట,సెప్టెంబర్ 01 (డిడి 9 వార్త )** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది ఎ హామీలను పూర్తిగా ప్రజలకు అందించకుండా కాలయాపన చేస్తుంది ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన ఎజెండాగా పోరాటం సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వాడ వాడానా పల్లె పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను వివరిస్తూ మహిళకు నెలకు 2500 వందలు రూపాయలు సబ్సిడీ గ్యాస్ ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం ఎటుపోయినవి అని, అలాగే తులం బంగారం, మహిళలకు స్కూటీలు, యూరియా కొరత, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసన్ని, ప్రజలకు వివరించాలి,ఈ మోసపూరిత గ్యారంటీ హామీ పథకాలు ప్రజలకు వివరిస్తూ అలాగే తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు అభివృద్ధి చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ఇప్పుడు వచ్చిన ఎన్నికలు మన కొరకు ఈ అవకాశాన్ని వదులుకోకుండా స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆదేశాలు పాటిస్తూ మండలంలో 25 గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చెయ్యాలి అని కార్యకర్తలను కుడుముల లక్ష్మీనారాయణ కోరారు.

# కూకట్పల్లిలో గణేష్ మండపాల సందర్శన చేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్పల్లి, సెప్టెంబర్ 1,(డిడి9 వార్త):** నియోజకవర్గంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ గారు సోమవారం పలు గణేష్ మండపాలను సందర్శించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఇంద్రానగర్ రాజు కాలనీ, కొండపల్లి ప్రాంతాల్లో గణపతి బప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ గారు అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. స్వామివారి దళిత భక్తులందరూ సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# సరోజిని వృద్ధాశ్రమంలో ఘనంగా దివ్యాన్ష్ రిషి పుట్టినరోజు వేడుకలు

**భద్రాచలం, సెప్టెంబర్ 1(డిడి9 వార్త):** భద్రాచలంలోని కూనవరం రోడ్డులో ఉన్న సరోజిని వృద్ధాశ్రమంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిరకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు తెల్లం వెంకటేశ్వర్లు-సరిత దంపతుల కుమారుడు దివ్యాన్ష్ రిషి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .తొలుత సరోజినీ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు . అనంతరం అన్నదానం చేసారు ,ఈ సందర్భంగా తెల్లం వెంకటేశ్వర్లు-సరిత లు మాట్లాడుతూ మా కుమారుడు దివ్యాన్ష్ రిషి పుట్టినరోజు వేడుకలు సరోజిని వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు . నా తోటి ప్రభుత్వ ఉపాధ్యాయుడు దారావత్ భాస్కర్ ఆశ దంపతుల కుమారుడు జెస్సిక్ కార్తికేయ పుట్టిన రోజు వేడుకలు సరోజిని వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చూసి ఆకర్షితులై మా కుమారుడి పుట్టినరోజు వేడుక ఇక్కడ



జరుపుకోవడం జరిగిందని అన్నారు . తన కుమారుడి పుట్టినరోజు వేడుక ప్రతి సంవత్సరం ఇక్కడే జరుపుకుంటామని అన్నారు ,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు దారావత్ భాస్కర్



లతో పాటు తెల్లం వెంకటేశ్వర్లు-సరిత దంపతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పత్తి పంట ను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు,**

**-ధ్వంసం చేసిన మొక్కలతో ఐటిడిఏ ముందు ధర్నా**

**భద్రాచలం,సెప్టెంబర్1,(డిడి9 వార్త):** చర్ల దుమ్ముగూడెం మరియు ఇతర ప్రాంతాలలో చేతికొచ్చిన పత్తి చేను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చేయాలని, ఆదివాసీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలు ఇవ్వాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ పిఓ ముందు ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన పంటతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఐటీడీఏ పీవో రాహుల్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.అనంతరం ధర్నా ను ఉద్దేశించిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు,భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్‌లి లు మాట్లాడుతూ చర్ల దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు 30 సంవత్సరాలుగా గడ్డోరుగట్టు,మామిడిగూడెం లాంటి ప్రాంతాలలో వందలాది ఎకరాలలో వందలాది కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయి.అట్టి భూములపై ఇప్పుడు వచ్చిన ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి అనుకూలంగా వ్యవహరించడం లేదని,ఆదివాసీలకు ఎలాంటి




సమాచారం ఇవ్వకుండా వారికి చెప్పకుండా వాళ్ల పంటలను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఫారెస్ట్ అధికార కండ్ల ముందే ఆదివాసీలు అట్టి భూములలో సాగు చేసుకుంటున్నారనీ అకస్మాత్తుగా ఫారెస్ట్ అధికారులు రాత్రికి రాత్రి పంట చేనులను ధ్వంసం చేసి చేతికొచ్చిన పంటని భూస్థాపితం చేశారని దీనితో అప్పులు తెచ్చి, ఆలు పుస్తెలు తాకట్టు పెట్టి పంట పెట్టుబడి పెట్టిన రైతులకు చావు తప్ప వేరే ఆధారం లేదని వారు అన్నారు.ఈ మధ్యకాలంలో కొత్తగా వచ్చిన ఫారెస్ట్ అధికారులు భూమిని పంపకం చేసుకోవాలని మేము చెప్పిన పంట వేయాలని జాతి వివక్షత తో వ్యవహరిస్తూ ఆదివాసులను కించపరుస్తున్న ఫారెస్ట్ అధికారులని విధుల నుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు.అటవీ హక్కుల చట్టం 1/70 యాక్ట్ పిసా యాక్టు లాంటి చట్టాలు ఉన్న పేరుకు మాత్రమే వాటిని పెట్టి ఫారెస్ట్ అధికారులు ఏజెన్సీలలో పెత్తనం చాలా ఇస్తున్నారని వారన్నారు. ఆదివాసులను అక్రమంగా వేధిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు తక్షణమే పంటలను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై జాతి వివక్షతో వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై మహిళలపై కేసులను పెట్టిన ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని వారు కోరారు. అనంతరం పిఓ గారు మాట్లాడుతూ గురువారం చర్చలు జరుపుదామని సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు సూర్యకాంతం,కొండపనేని సత్యనారాయణ,కాక చంద్రయ్య. మట్ట నరసింహారావు కుంజ జోగారావు మీడియం భద్రయ్య సోడి రమణ పొంది కమల కనితి జయమ్మ మడకం సుక్కమ్మ సున్నం ఆదిలక్ష్మి మీడియం రాధా మరియు నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తాం

**- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్**

**- ఆదివాసి గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాదిని పెంపొందించుకోవాలి.**



**భద్రాచలం , సెప్టెంబర్ 1 (డిడి9 వార్త):**గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే ఆదివాసి గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి అన్ని గుర్తింపు పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి,తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ ,అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూసమస్యలు,కిరాణాషాపులు ,ఫ్యాన్సీ స్టోర్లు రుణాల కొరకు, సోలార్ విద్యుత్ కనెక్షన్ ద్వారా కరెంటు, బోరు మోటారు ఇప్పించుట కొరకు, జీవనోపాధిపెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ ప్రోత్సాహాల కొరకు ,గిరిజన రైతులకు రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అశ్వరావుపేట మండలం కేశప్పగూడెం గ్రామానికి చెందిన బేతి రాజమ్మ మరియు గ్రామస్తులు సోలార్ ద్వారా కరెంట్ లైన్ లైన్ ఇప్పించుట కొరకు, చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందినకృష్ణవేణి ఫ్లోర్ మిల్ పెట్టుకోవడానికి రుణం ఇప్పించుట కొరకు, కరకగూడెం మండలంకు చెందిన అరుణ జీవనోపాధి కొరకు ఆర్థిక భృతి ఇప్పించుట కొరకు, మణుగూరు మండలంకు చెందిన బాబురావు చేనేత మగ్గాలు ఇప్పించుట కోరకు, బూర్గంపాడు మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు అంగనవాడి మరియు జిపిఎస్ పాఠశాల ఏర్పాటు కొరకు, కామేపల్లి మండలం గోవిందరాల గ్రామానికి చెందిన రవికుమార్ డ్రోన్ కెమెరా ఇప్పించుట కొరకు, దమ్మపేట మండలం పార్కల గండి గ్రామానికి చెందిన వెంకయ్య తమ పొలంలో సోలార్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, చర్ల మండలంకు చెందిన గిరిజన మహిళలు ఎంఆర్ఎఫ్ పాఠశాల భవనానికి భూమి దానం చేశామని ఆ పాఠశాలలో జీవనోపాధి కొరకు టెంపరరీ ఉద్యోగాలు ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో దాదాపు 160కి పైగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకంగా ఆన్లైన్లో నమోదు చేసి, విడతల వారీగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్,ఏ డీఎం హెచ్ ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు,ఏడి అగ్రికల్చర్/ఎస్ ఓ భాస్కర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్,డిటి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఇతర శాఖల సిబ్బంది ప్రమీల బాయ్, నరేందర్, చలపతి, జోగారావు, మోహన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**మంగపేట,సెప్టెంబర్ 01(డి డి 9 వార్త)**

ఎంపీపీ ఎస్ ఓల్డ్ బ్రాహ్మణపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర రాజేందర్ అధ్యక్షతన పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు స్టేషనరీస్ ను ఘనంగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు అవసరాలు ఉన్నాయని సామాజిక వేత్త,సోషల్ వర్కర్, అయిన కర్రీ రామ్మోహన్ ని సంప్రదించగా వారు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ కు ఈ విషయం చెప్పగా మునిగాల రాకేష్ తన స్నేహితుడు అయినట్టువంటి వెంకట్ సుశాంత్ పిప్పళ్ల యూఎస్ఏ (ఎన్ఆర్ఐ) కి ఈ విషయం తెలియచేయగానే తన పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు 3000/- విలువచేసే స్టేషనరీస్ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుల, ద్వారా అందజేశారు.. తదుపరి ఉపాధ్యాయులు పిల్లలు, పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు గ్రామ నాయకులు, సుశాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారి సేవా గుణానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ , ప్రధానకార్యదర్శి కోడెల నరేష్ , రాకేష్ లు మాట్లాడు తూ ఎవరైనా ఇలాంటి శుభకార్యాలు జరుపుకునేవారు మా ఈ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి సహకరించినచో ఇలాంటి బీదవారికి మీ పేరు మీద ఎన్నో కారిక్రమాలు చేపడతామని పత్రిక ప్రకటన ధ్వారా తెలియజేశారు మాకు సహకరించే దాతలందరికి పేరు పేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు



# ఎన్నికల ప్రక్రియ ప్రమాదంలో పడబోతోంది: సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్ సెప్టెంబర్1 :** భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రమాదంలో హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని నొక్కిచెప్పారు సుదర్శన్ రెడ్డి.తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించను అని స్పష్టం చేశారు. తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గను అని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకున్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని. అందులో ఒక్క విషయాన్ని కూడా మార్చలేకపోయారని పేర్కొన్నారు సుదర్శన్ రెడ్డి.

# కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్ కారణం బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్1, :** కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కాళేశ్వరం అవినీతికి ముమ్మాటికీ బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు.(సోమవారం) సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా బండి సంజయ్ ట్వీట్ చేశారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ సీబీఐ విచారణను తొలిసారిగా కోరిందని గుర్తుచేశారు బండి సంజయ్ కుమార్.కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. నిజానికి తలవంచి సీబీఐకి కేసు అప్పగింతకు రేవంత్‌రెడ్డి సర్కార్ అంగీకరించిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో టోల్ టెండర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను ప్రకటించిందని తెలిపారు. అది నేటికీ ఆచరణ రూపంలోకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డైలీ సీరియల్‌లా కొనసాగుతోందని బండి సంజయ్ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి సహకరించాలి: బీజేపీ ఎంపీ లక్ష్మణ్కాళేశ్వరం ప్రాజెక్టుపై 22 నెలలు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం చేసిందని.. తీరా ఇప్పుడు సీబీఐకి ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం కేసు సీబీఐకి ఇవ్వాలని



మొదటి నుంచి బీజేపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. (సోమవారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ఆధారాలతో సీబీఐకి సహకరించాలని సూచించారు. తెలంగాణ ప్రజల ధనాన్ని బీఆర్ఎస్ నేతలు మెక్కినదంతా కక్కించాలని హెచ్చరించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం అవినీతిలో లేరనే విషయాన్ని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై గౌరవం లేకుండా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడతారని ధ్వజమెత్తారు. ఎన్నికల కమిషన్‌పై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు సరికాదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.కేసీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు వలనే సీబీఐ విచారణను ఆలస్యం చేశారని ఆరోపించారు. విధిలేని పరిస్థితుల్లోనే రేవంత్ రెడ్డి.. కాళేశ్వరాన్ని సీబీఐకు అప్పగించారని చెప్పుకొచ్చారు. 22నెలలు ఎందుకు ఆలస్యం చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలిని నిలదీశారు. సీబీఐ విచారణపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించటం లేదు? అని ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ అంటే.. కేటీఆర్ భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు అహం తగ్గలేదని.. ప్రజలు ఓడించినా బుద్ధి రావటం లేదని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని పీసీసీ హోదాలో రేవంత్ అన్నారని గుర్తుచేశారు. అన్ని ఆధారాలను రేవంత్ రెడ్డి సీబీఐకు ఇవ్వాలని సూచించారు. తెలంగాణ సంపను దోచుకున్న వారిని ఖచ్చితంగా శిక్షించాలని హెచ్చరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు లేదని తెలిపారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్ర : మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 01 :** కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణను రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకు అప్పగిండాన్ని తీవ్రంగా నిరసిస్తూ పార్టీ శ్రేణులతో కలిసి కొండమల్లేపల్లి మండల కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను శాశ్వతంగా మూసేసి, నదీ జలాలను ఆంధ్రాకు తరలించేందుకు సీఎం రేవంత్ కుట్ర ఇదన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే ప్రాజెక్ట్‌ను పూర్తిగా మూసేయడమే అన్నారు. నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చినట్లు ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న శక్తులు, వాటి ఉద్దేశాలేమిటో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు.బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలన్నారు. ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదన్నారు. తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకం, వాళ్లు చేస్తున్న కుట్రే అని తెలిపారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామన్నారు. ఓటుకు నోటు దొంగలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్‌లో కేసీఆర్‌పై కుట్ర చేస్తున్నట్లు దుయ్యబట్టారు. కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే అన్నారు.

# గవర్నర్‌ను కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 1,:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు (సోమవారం) రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతిపత్రం ఇచ్చారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.బీసీ బిల్లుపై కుట్ర దౌర్భాగ్యం: మంత్రి పొన్నం ప్రభాకర్అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్.కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

# ఆ నిర్ణయం తెలంగాణ ప్రయోజనాలు, అస్తిత్వంపై దాడి : కేటీఆర్

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమేనని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి



చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్‌కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సీబీఐకి అప్పజెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి సాక్ష్యం అని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీఆర్ విరుచుకుపడ్డారు. గతంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలినా, సుంకిశాలలో సైడ్ వాల్ కూలినా, వట్టెం పంప్ హౌజ్ కూలిపోయినా, పెద్దవాగు రెండుసార్లు కొట్టుకు పోయినా కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. అప్పుడు రాని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ .. మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగితే మాత్రం ఆగమేఘాల మీద వచ్చి తలాతోకలేని రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.రేవంత్ రెడ్డి మీద ఈగ కూడా వాలకుండా ప్రధాని మోదీ కాపాడుతున్న సంగతిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. పద్నాలుగేళ్లు ఉద్యమంలో, పదేళ్లు ప్రగతి ప్రస్థానంలో, రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతుకగా నిలుస్తున్న కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని అణచివేసే కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందన్నారు. సీబీఐకే కాదు, ఏ ఏజెన్సీకి కాళేశ్వరం విచారణ అప్పచెప్పినా బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలను ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు. న్యాయస్థానాలపైన తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్న కేటీఆర్.. అక్కడ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. బెదిరింపులు, కేసులు తమకు కొత్త కాదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలకైనా, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమేనని స్పష్టంచేశారు.


# ఆపరేషన్ స్వర్ణపై తుడా చైర్మన్ కీలక విషయాలు వెల్లడి



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేసిన హైడ్రా తరహాలోనే తిరుపతిలో కూడా ఒక టీమ్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. తిరుపతిలోని స్వర్ణముఖి నది ప్రక్షాళన కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వర్ణముఖి నది పరిరక్షణకు కొత్త జీవో తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు.వైసీపీ హయాంలో స్వర్ణముఖి నది వెంట భారీ ఆక్రమణలు జరిగాయని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి ఆరోపించారు. నదికి ఇరువైపులా ఉన్న భూములను ఆక్రమించుకున్నారని అన్నారు. తప్పుడు పత్రాలతో భూములను కాజేశారని.. నది బఫర్‌జోన్‌ను పట్టించుకోకుండా కబ్జా చేశారని విమర్శించారు. అందుకే స్వర్ణముఖి నది ప్రక్షాళనకు ఆపరేషన్ స్వర్ణ నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా నదికి ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలు, కబ్జాలను తొలగిస్తామని చెప్పారు. ఇందుకోసం హైడ్రా తరహాలో ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఆపరేషన్ స్వర్ణలో భాగంగా నదికి ఇరువైపులా డ్రోన్లను ఉపయోగించి సర్వే చేపడతామని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. నది బఫర్ జోన్‌లో స్థలాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని పేర్కొన్నారు. నదిలో ఇళ్లు కట్టడం వల్ల రెండేళ్ల క్రితం అపార నష్టం జరిగిందని.. ఇదంతా గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపమని మండిపడ్డారు. తుడా, మున్సిపల్, ప్రభుత్వ అధికారులతో కమిటీ వేసి ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. ఆక్రమణలు చేసింది ఎంతటివారైనా వదిలేది లేదని హెచ్చరించారు. తుడాలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయ్యిందని తెలిపారు. సంస్థ నిధులు రూ.270 కోట్లు ఎంపీడీవో ఖాతాలకు మళ్లించి దోచుకున్నారని పేర్కొన్నారు.

# తెలంగాణలో వైద్య విద్య చదివే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి : సుప్రీంకోర్టు

**హైదరాబాద్ :**తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను ఈ సందర్భంగా సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ మేరకు తీర్పును వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు కచ్చితంగా తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను సుప్రీంకోర్టు సమర్థించింది.అసలు ఏం జరిగిందంటే : వైద్య విద్యలో స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్న విద్యార్థులు నీట్ రాయడానికి ముందు నాలుగేళ్లు వరుసగా తెలంగాణలో చదివి ఉండాలని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. గతంలోనే దీనిపై విద్యార్థులు హైకోర్టులో పిటిషన్? దాఖలు చేయగా, నిబంధనలను తప్పుబడుతూ న్యాయస్థానం



తీర్పునిచ్చింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. ఈ కేసు విచారణను చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌చంద్రన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. ప్రభుత్వాన్ని హెచ్చరించిన సీజేఐ : స్థానికత సమస్యకు ప్రభుత్వమే పరిష్కార మార్గాలను చూపాలని, లేదంటే పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా గవాయ్ జులై 23న విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణన్ పరిష్కార మార్గాలు చెప్పకుండా తాము వాదనలు వినిపించాలనుకుంటున్నట్లు న్యాయస్థానానికి చెప్పారు.మా వాదనలు ఒకసారి వినండి : దాంతో ఈ పిటిషన్ పై విచారణను ముగించి తెలంగాణ శాశ్వత నివాసులైన విద్యార్థులు ఇంటర్ పరీక్షలను తెలంగాణలో రాయకపోయినా ఎంబీబీఎస్ అడ్మిషన్?లకు అనుమతివ్వాలని మధ్యంతర ఉత్తర్వులను జారీ చేయడానికి సీజేఐ సిద్ధమయ్యారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ న్యాయస్థానం అలాంటి ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు తమ వాదనలు వినాలని అభ్యర్థించారు.

# కవిత కామెంట్స్‌తో బీఆర్ఎస్‌లో అలజడి కేసీఆర్ ఇంటికి క్యూ కట్టిన నేతలు




**హైదరాబాద్:** ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు బీఆర్ఎస్ నేతలు క్యూ కడుతున్నారు. కవిత చేసిన వ్యాఖ్యలపై.. చర్చించనున్నట్లు సమాచారం. ఉదయం నుంచి మాజీ మంత్రి కేటీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది.కేసీఆర్‌తో మీటింగ్ తర్వాత బీఆర్ఎస్ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించే అవకాశం ఉంది. ఇప్పుడే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి ఎర్రవల్లి చేరుకున్నట్లు సమాచారం. మరికొందరు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి ఫామ్‌హౌస్‌కు బయలుదేరారు. అయితే.. ఇప్పటి వరకు కవిత బీఆర్ఎస్‌లో ఉందా లేదా అన్నదానికి నేటితో తెరపడిందని చెప్పవచ్చు. ఈ క్రమంలో కవితపై బీఆర్ఎస్ ఎలాంటి యాక్షన్ తీసుకుంటుందనే దానిపై సర్వాంత్ర ఆసక్తి నెలకొంది.

# తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబర్ 01:** తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావును నియమించింది. ఆయనతో సహా ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో విద్యా శాఖ సెక్రటరీ యోగితా రాణా మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డిని సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.మరో సభ్యుడిని ఎంపిక చేసే స్వేచ్ఛను ఈ కమిటీ చైర్మన్‌కు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ కమిటీ జాతీయ విద్య పాలసీ 2020ని రాష్ట్రానికి అనుకూలంగా అమలు చేసే అంశంపై అధ్యయనం చేయడం.. అలాగే జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా స్కిల్స్ పెంచడం కోసం ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించాలని పేర్కొంది. ఇందులో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇన్నోవేషన్, ఎంట్రెప్రెన్యూయర్ షిప్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోనేందుకు పెద్ద పీట వేయాలని సూచించింది.ఇక విద్య సంస్థలు, పరిశ్రమల మధ్య పరిశోధన సహకారం ఏర్పాటుకు అవసరమైన సూచనలు, సలహాలు అందుబాటులోకి తీసుకురావడం.. అలాగే సమానత్వం సాధించడం కోసం తీసుకురావాల్సిన సంస్కరణలపై సలహాలు ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ఆయా అంశాలపై అధ్యయనం చేసి.. ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది.

# చంద్రబాబు ది గ్రేట్ సీబీఎన్ కు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న అభినందనలు

**అమరావతి:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి ముప్పై ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా చంద్రబాబుకి దేశ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవ్యాప్తంగా ప్రజలు, నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలను తిరిగ్ని ప్తికి తెచ్చుకుని, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసిన యుగం చంద్రబాబుతో ప్రారంభమైందని ఏపీ మంత్రి నారా లోకేష్ అన్నారు. పాలనను సాంకేతికతతో పునర్నిర్మించడం నుండి నదుల అనుసంధానం, పెట్టుబడులు, హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ, అమరావతి వరకు ఆయన నాయకత్వం ఒక అపూర్వ ప్రయాణమని లోకేష్ అన్నారు. 'ఈ శుభదినాన హృదయపూర్వక శుభాకాంక్షలు సార్, ఇంట్లో 'నాన్న' పనిలో 'బాస్' అని పిలిచే అదృష్టం నాకు కలిగింది'. అంటూ లోకేష్ తన ఎక్స్ ఖాతాలో తండ్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా



మొదటిసారి బాధ్యతలు స్వీకరించారు. 30 ఏళ్లుగా సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అనే పదాలకు నిర్వచనంగా నిలిచారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసారు. అంటూ తెలుగుదేశం పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఇంకా ఎందరో చంద్రబాబు నాయుడికి సోషల్ మీడియా మాధ్యమం ద్వారా శుభాభినందనలు తెలుపుతున్నారు. తెలుగు నేల గర్వించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అంటూ కీర్తించారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు. తెలుగు రాష్ట్రాల ప్రగతి కారకుడు, యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి అని ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు.

# మందు బాబులకు మరో గుడ్ న్యూస్ అర్ధరాత్రి నుంచి.

**అమరావతి సెప్టెంబర్ 01:** రాష్ట్రంలో నేటి నుంచి నూతన బార్ పాలసీ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉదయం 10.00 గంటల నుంచి అర్ధరాత్రి 12.00 గంటల వరకు బార్లు తెరచి ఉండనున్నాయి. ఈ విధానం సోమవారం నుంచి అంటే.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీంతో దేశంలోని అన్ని ముఖ్య



నగరాలలో దాదాపుగా ఇదే విధానం అమలు అవుతోంది. దాంతో ఆ యా నగరాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ సైతం చేరినట్లు అయింది. ఈ నూతన బార్ పాలసీ 2025 నుంచి 2028 వరకు అమలులో ఉండనుంది. అయితే గతంలో పాత పాలసీ ప్రకారం.. రాత్రి 11.00 గంటలకు బార్లను మూసి వేయాల్సి ఉండేది. కానీ నూతన విధానంతో ఒక గంట మేర బార్లను నిర్వహించుకోనే విధానాన్ని నిర్వాహకులకు ఈ పాలసీ ద్వారా ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన ఈ ఉత్తర్వుల్లో భాగంగా 10 శాతం మద్యం షాపులను కల్లు గీత కులాలకు కేటాయించిన విషయం విదితమే.

# అసెంబ్లీలో చర్చకు సిద్ధమా వైసీపీ నేతలకు సీఎం చంద్రబాబు సవాల్


**అన్నమయ్య జిల్లా, బోయినపల్లి:** సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం బోయినపల్లిలో పర్యటించారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ సారి అన్నమయ్య జిల్లాకు విచ్చేసారు. ప్రజలకు పింఛన్ల పంపిణీ అనంతరం ఆయన ప్రజావేదిక సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా రాజకీయ జీవితంలో ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు. 30 ఏళ్లుగా ఒక మిషన్‌లా పనిచేస్తూనే ఉన్నా. పేదల జీవితాల్లో వెలుగు నింపాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. మన ప్రభుత్వంలో జీతాలతో పాటు పెన్షన్లు కూడా సకాలంలో ఇస్తున్నాం. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలి. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తానని అన్నారు. కొంతమందికి అధికారం ఇస్తే సొంత పనులకు వినియోగించుకున్నారని వైసీపీని ఉద్దేశిస్తూ మాట్లాడారు. సిద్ధం.. సిద్ధం.. అని ఎగిరెగిరిపడ్డారు కదా.. ఇప్పుడు అసెంబ్లీకి వచ్చి అభివృద్ధిపైనా, వివేకా హత్య, గులకరాయి డ్రామాపైనా చర్చకు మీరు సిద్ధమా అని వైసీపీకి సవాల్ విసిరారు. ఫేక్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది.. సీఎంబోయినపల్లి ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు వైసీపీ హయాంలో సంక్షేమ పథకాలు అమలు జరిగిన తీరును ఎండగట్టారు. గత ప్రభుత్వం అర్హులకు పెన్షన్ ఇవ్వకుండా.. వాళ్ల కార్యకర్తలకు ఇచ్చుకున్నారని విమర్శించారు. అన్ని సంక్షేమ పథకాలు వారి కార్యకర్తలు కావాలసిన వారికోసమే



ఇచ్చుకున్నారు. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉండేది. సీఎంబోయినపల్లి ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు వైసీపీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదలను దోచుకునేవారు. కానీ, టీడీపీ ఎప్పుడూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే పనిచేసింది. రాష్ట్రంలో ఒక ఫేక్ పార్టీ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తోంది. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే నా ఆశయం అని స్పష్టం చేశారు. చర్చలకు సిద్ధమా..? 2024 ఎన్నికల్లో పవన్, బీజేపీతో కలిసి పోటీ చేశాం. కూటమికి ప్రజలు అద్భుత విజయం అందించారు. అప్పు చేసి పప్పు కూడు తింటే చిప్పే మిగులుతుంది. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. సంపద సృష్టించి ఆదాయం పెంచి సంక్షేమం ఇస్తున్నా మని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సిద్ధం.. సిద్ధం.. అని ఎగిరిపడిన వైసీపీ నేతలు అసెంబ్లీకి వచ్చి అభివృద్ధిపై చర్చించేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపైనా.. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

# ఇక ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన పనిలేదు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు మరో సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజలు పన్నులు చెల్లింపులు.. ఈ డబ్బులన్నీ పారదర్శకంగా ఉండాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే స్వర్ణ పంచాయతీ యాప్ తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చంటున్నారు. ఈ నెల నుంచి రాష్ట్రంలో పూర్తిగా స్వర్ణ పంచాయతీ సాఫ్ట్‌వేర్




ద్వారానే ఆర్థిక కార్యకలాపాలు జరుగుతాయి. గతంలో పన్నుల చెల్లింపులు సరిగా లేకపోవడం, లెక్కలు సక్రమంగా లేకపోవడంతో అక్రమాలు జరిగేవి. అందుకే ఏపీ ప్రభుత్వం "స్వర్ణ పంచాయతీ" విధానాన్ని తీసుకువచ్చింది. పన్నుల వసూళ్లు, ఖర్చుల్లో పారదర్శక కోసం తీసుకొచ్చారు. రాష్ట్రంలో దాదాపు 13,344 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతంలో ఇళ్ల పన్నులు, నీటి పన్నులు సరిగా వసూలు చేసేవారు కాదు. ప్రజలు కట్టిన పన్నులకు సరైన రికార్డులు ఉండేవి కావు. దీనివల్ల చాలా అవినీతి జరిగేది.. ఇప్పుడు ఈ విధానం ద్వారా జమాఖర్చుల్లో తప్పులు జరగకుండా, నిధుల దోపిడీ జరగకుండా అడ్డుకోవచ్చు అంటున్నారు. స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా ప్రజలు పన్నులు డిజిటల్‌గా చెల్లించవచ్చు. నగదు అవసరం లేదు.. డబ్బులు నేరుగా పంచాయతీ ఖాతాలో జమ అవుతుంది. ఈ డబ్బును గ్రామంలో అభివృద్ధి పనులకు ఉపయోగించొచ్చు. ఎంత ఖర్చు చేశారో కూడా నమోదు చేస్తారు. దీనివల్ల పంచాయతీలకు వచ్చే డబ్బు, ఖర్చుల వివరాలు పారదర్శకంగా ఉంటాయి. ప్రజలు ఇంటి నుంచే పన్నులు చెల్లించవచ్చు. ఈ టెక్నాలజీతో పంచాయతీల ఆదాయం పెరిగిందంటున్నారు. ఎందుకయ్యా అంత భయపడుతున్నావ్.. చంద్రబాబు మాటలకు కలెక్టర్ షాక్పంచాయతీలకు వచ్చే ఆ డబ్బును గ్రామంలోని రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్ వంటి అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది. ఏ పనికి ఎంత ఖర్చు చేశారో యాప్‌లో నమోదు చేస్తారు. దీనివల్ల ప్రజలకు అన్నీ తెలుస్తాయి. ప్రజలు తమ ఇంటి పన్ను ఎంత చెల్లించాలి? బకాయిలు ఉన్నాయా? తాము కట్టిన పన్ను ప్రభుత్వ ఖాతాకు చేరిందా లేదా? అనే విషయాలను స్వర్ణ పంచాయతీ యాప్‌లో చూడవచ్చు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ మరియు యాప్ పనితీరును పరిశీలించారు. ఈ యాప్ వల్ల పంచాయతీలకు, ప్రజలకు ఇద్దరికీ లాభం అంటున్నారు.

# వైఖరి మార్చుకో వైఎస్ జగన్: ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం, సెప్టెంబర్ 01:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం గన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విలేకర్లతో మాట్లాడుతూ.. నీ వైఖరి మార్చుకోవాలంటూ వైఎస్ జగన్‌కు సూచించారు. అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చరిత్రలో మిగిలిపోతారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి చంద్రబాబు నాయుడిని చూసి తన వైఖరి మార్చుకోవాలంటూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావ్ హితవు పలికారు. సెప్టెంబర్ 01తో తొలిసారిగా ముఖ్యమంత్రి పదవిని స్వీకరించి.. 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే యార్లగడ్డ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు.. ప్రతిపక్షంలో సైతం15 ఏళ్ల పాటు క్రమం తప్పకుండా ఆయన



అసెంబ్లీకి హాజరయ్యారని ఈ సందర్భంగా వివరించారు. ఎన్నో అవమానాలను సైతం భరిస్తూ.. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి.. ప్రజల పక్షాన నిలబడ్డారంటూ సీఎం చంద్రబాబు నాయుడును ప్రశంసలతో ముంచెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో ప్రజల ను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 అంటు మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ప్రగల్భాలు పలకారని ఎద్దేవా చేశారు. దీంతో ఆయన పాలనతో విసుగెత్తిన ప్రజలు 11 సీట్లకే ఆ పార్టీని పరిమితం చేశారని వ్యంగ్యంగా అన్నారు. వైసీపీ నుంచి 11 మంది ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపిస్తే వారంతా అసెంబ్లీకి రాకుండా ప్రజలను మోసం చేస్తున్నారంటూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మండిపడ్డారు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాల ప్రారంభంకానున్నాయని చెప్పారు. ఈ సమావే శాలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డితోపాటు ఆయన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలంతా హాజరు కావాలని టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆకాంక్షించారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాలంటూ వైసీపీ ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# ఏపీలో ఆ వాహనాలు ప్రభుత్వానికి పన్ను కట్టక్కర్లేదు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్ టాక్సేషన్ చట్టం-1963 కింద మోటారు వాహనాల పన్నుపై సుప్రీంకోర్టు ఓ కీలకమైన తీర్పును ఇచ్చింది. పబ్లిక్ ప్లేసెస్ (ప్రభుత్వ మౌలిక సదుపాయాలైన రహదారులు, జాతీయ రహదారులు)లో వాహనం నడపకుండా, ప్రైవేట్ స్థలాలకే పరిమితమైతే పన్ను కట్టాల్సిన అవసరం లేదని కోర్టు తెలిపింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ) కు రవాణా సేవలు



అందిస్తున్న ఒక సంస్థ కేసులో ఈ తీర్పు వెలువడింది. తాము స్థలంలోనే వాహనాలను నడుపుతున్నామని.. కాబట్టి పన్ను మినహాయింపు ఇవ్వాలని ఆ సంస్థ కోరింది. ఈ కేసు ముందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరగా.. పబ్లిక్ ప్లేసులలో వాహనాలు నడపడం లేదని సంస్థ చెప్పిన వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఈ మేరకు సంస్థ కట్టిన రూ. 22,71,700 పన్నును తిరిగి ఇవ్వాలని ఆదేశించింది.. దీంతో అధికారులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. ప్రభుత్వ స్థలాల్లో వాహనం నడపకపోతే పన్ను వేయడం సరికాదని తెలిపింది. రోడ్లు, జాతీయ రహదారులు వంటి వాటిని ఉపయోగిస్తేనే పన్ను చెల్లించాలని జస్టిస్ మనోజ్ మిశ్ర, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం తీర్పు చెప్పింది. 'వాహనాన్ని ప్రభుత్వ స్థలాల్లో నడపకపోతే.. ఆ కాలానికి సదరు వాహన యజమానిపై మోటారు వాహనాల పన్ను భారం మోపడం సరికాదు' అని కోర్టు వ్యాఖ్యానించింది. ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్ టాక్సేషన్ చట్టం 1963లోని నిబంధన 3 ప్రకారం, పబ్లిక్ ప్లేసెస్ అనే పదాన్ని చట్టంలో ఎందుకు చేర్చారో కూడా ధర్మాసనం వివరించింది. ఈ మేరకు రోడ్లు, జాతీయ రహదారులు వంటి వాటిని ఉపయోగించినప్పుడే పన్ను చెల్లించాలని కోర్టు స్పష్టం చేసింది. ప్రైవేట్ స్థలాల్లో మాత్రమే నడిపితే పన్ను కట్టాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. ఈ తీర్పు ఏపీలో చర్చనీయాంశంగా మారింది.. ఇకపై రాష్ట్రంలో రోడ్లు, జాతీయ రహదారులు వంటి చోట్ల వాహనాలు నడిపితేనే పన్ను చెల్లించాలని పరోక్షంగా సుప్రీం కోర్టు తీర్పు ద్వారా క్లారిటీ వచ్చిందని చెప్పాలి

# ఏపీలో తొలి ఐబీఎం క్వాంటం కంప్యూటర్‌కు గ్రీన్ సిగ్నల్.. ఉత్తర్వులు జారీ

**అమరావతి, సెప్టెంబర్1,:** అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ)లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై ఇప్పటికే 50 ఎకరాలు కేటాయించింది సీఆర్డీఏ. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ) ఏర్పాటు చేసింది. వివిధ రంగాల్లో పరిశోధనలు, యూనివర్సిటీలు, స్టార్టప్‌లు, పరిశ్రమలు వినియోగించుకునేందుకు వీలుగా క్వాంటం వ్యాలీ సేవలు ఉండనున్నాయి. 2 వేల చదరపు అడుగుల్లో 133 క్యూబిట్, 5కే గేట్స్ క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది ఐబీఎం సంస్థ. భద్రమైన నెట్‌వర్కింగ్, అధునాతన కూలింగ్ వ్యవస్థ, నిరంతర విద్యుత్ సరఫరాను క్వాంటం వ్యాలీకి అందించనుంది ఏపీ ప్రభుత్వం. చదరపు అడుగుకు రూ. 30కే అద్దె చెల్లించే ప్రాతిపదికన రాయితీపై ఐబీఎం సంస్థకు




కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. భద్రమైన నెట్‌వర్కింగ్, అధునాతన కూలింగ్ వ్యాలీకి అందించనుంది ఏపీ ప్రభుత్వం. దీనికి బదులుగా నాలుగేళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది ఐబీఎం సంస్థ. ప్రభుత్వ సంస్థలు, విద్య పరమైన అంశాలకుగానూ ఈ కంప్యూటింగ్ టైమ్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో రూ. 6 కోట్ల వ్యయంతో మరో చిన్న క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది బెంగుళూరుకు చెందిన స్టార్టప్ సంస్థ క్యూపై ఏఐ. ఈ మేరకు ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రాహుల్ గాంధీ అబద్దాలు సృష్టిస్తున్నారు పీవీఎన్ మాధవ్ ఫైర్


**రాజమండ్రి, సెప్టెంబర్1, :** బీహార్ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ (తల్లి పట్ల నీచంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ) మాట్లాడారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ వ్యాఖ్యలను సమాజం కచ్చితంగా తిప్పి కొడుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని దేశవ్యాప్తంగా డిమాండ్ వినిపిస్తోందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆందోళన చెంది ప్రతిరోజూ అబద్దాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు పీవీఎన్ మాధవ్. ఓటు చోరీ అనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చిన రాహుల్ గాంధీ.. ఏ విషయాన్ని బయట పెట్టలేకపోయారని విమర్శించారు. సోమవారం) రాజమండ్రిలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సారథ్యం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 19 జిల్లాల్లో పర్యటించానని తెలిపారు.



(సోమవారం) తూర్పుగోదావరి జిల్లాకు చేరుకున్నానని చెప్పుకొచ్చారు. అత్యంత ప్రాశస్త్యం, తెలుగు భాషకు పుట్టినిల్లు, కందుకూరి వీరేశలింగం లాంటి వ్యక్తులు నడయా డిన నేల రాజమహేంద్రవరానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఉద్ఘాటించారు పీవీఎన్ మాధవ్. సాహిత్య స్వాతంత్ర్య సమరయో ధులను గుర్తు చేసుకుంటూ అనేక చోట్ల సారథ్యం కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. రాజమండ్రి పుష్కరాలకు టూరిజం పరంగా ఇప్పటికే కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్, సీఎం చంద్రబాబు టూరిజం ఆధ్వర్యంలో ఢిల్లీలో కూడా సమావేశం నిర్వహించారని గుర్తుచేశారు. కుంభమేళా తరహాలోనే రాజమండ్రి పుష్కరాలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. రాజమండ్రి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహకారం అందిస్తోందని వెల్లడించారు. రాజమండ్రి హేవ్ లాక్ బ్రిడ్జి పర్యాటక అభివృద్ధికి రూ. 147 కోట్లు మంజూరయ్యాయని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# వైజాగ్‌లో విషాదం

**విశాఖపట్నం :** స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్ సమీపంలో విషాదం నెలకొంది. వసుధ ఫార్మా కంపెనీ డైరెక్టర్ మంతెన వెంకట సూర్య నాగవరప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నారు. పురుగుల మందు తాగి ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు నిర్ధారించారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రగతి మైదానంలో సోమవారం ఉదయం మృతదేహం స్థానికుల్లో కలకలం రేపింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. మృతుడు



వసుధ ఫార్మా కంపెనీ డైరెక్టర్ నాగవరప్రసాద్‌గా గుర్తించారు. మృతదేహం పక్కనే పురుగుల మందు డబ్బాను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## అమెరికాకు మా సేవల్లో అంతరాయం లేదు: గరుడ వేగ




**అమెరికా:** అంతర్జాతీయ లాజిస్టిక్స్, క్రాస్-బోర్డర్ షిప్పింగ్ సంస్థ గరుడవేగ సర్వీసులు అమెరికాకు యథాతథంగా కొనసాగుతున్నాయని పేర్కొంది. ఆగస్టు 29న డి మినిమిస్ రూల్ రద్దు చేసిన తరువాత సవరించిన అమెరికా కస్టమ్స్ మార్గదర్శకాలను అనుసరిస్తూ యూఎస్ఏకు తన షిప్పింగ్ సేవలను కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది తమ సంస్థ కార్యకలాపాలు అమెరికా కస్టమ్స్ నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఉండటమే కాకుండా, ప్రతి పార్సిల్‌ను కొత్త విధానాలకు అనుగుణంగానే డెలివరీ చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. కస్టమర్లు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల కోసం అమెరికాకి పార్సిల్‌లు పంపేటప్పుడు సవరించిన మార్గదర్శకాలను జాగ్రత్తగా పాటించాలని సూచించారు.'అమెరికాకి మా సేవల్లో ఎలాంటి అంతరాయం లేదు. కొత్త నిబంధనలు కొన్ని అదనపు అవసరాలను తీసుకువచ్చినా, గరుడవేగ వాటిని పూర్తిగా అనుసరిస్తోంది. కస్టమర్లకు సహాయం అందించేందుకు మా సిబ్బంది, బ్రాంచ్ కార్యాలయాలు సిద్ధంగా ఉన్నాయి. షిప్మెంట్ల ప్రాసెసింగ్ సాఫీగా సాగేందుకు మేము పూర్తి స్థాయి మార్గనిర్దేశం చేస్తామ%-%ని గరుడ వేగ సంస్థ ప్రకటించింది. ఏవైనా సందేహాలు, వివరణల కోసం సమీపంలోని బ్రాంచ్ లేదా సిబ్బందిని సంప్రదించవచ్చని సూచించింది.

## క్లెయిమ్స్ దాఖలుకు గడువు పొడిగించేది లేదన్న సుప్రీం



**న్యూఢిల్లీ:** బిహార్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కింద క్లెయిమ్స్, అభ్యంతరాల సమర్పణకు ఈసీఐ విధించిన సెప్టెంబర్ 1వ తేదీ గడువును పొడిగించేందుకు సుప్రీంకోర్టు సోమవారం నాడు నిరాకరించింది. ఈ ప్రక్రియకు రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని ఆదేశించింది. సెప్టెంబర్ 1వ తేదీ తరువాత కూడా అభ్యంతరాలు ఏవైనా ఉంటే సమర్పించవచ్చని, అర్హమైన దరఖాస్తులు ఉంటే ఎన్నికల జాబితా ఫైనలేజ్ చేసేంతవరకూ పరిశీలించగలమని విచారణ సందర్భంగా కోర్టుకు ఈసీఐ తెలిపింది. అలాంటి క్లెయిమ్స్‌ను నామినేషన్ల దాఖలుకు చివరి రోజు వరకూ పరిశీలించగలమని, అర్హమైన వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చగలమని పేర్కొంది. అయితే కమిషన్ సబ్మిషన్‌పై కోర్టు స్పందిస్తూ, గడువు పొడిగించడం వల్ల ఇది 'ముగింపులేని ప్రక్రియ'గా మారే అవకాశం ఉందని, నిబంధనల ప్రకారం నిర్దేశించిన మొత్తం షెడ్యూల్ పట్టాలు తప్పే ప్రమాదం ఉందని పేర్కొంది. కాగా, డాక్యుమెంట్లు అసంపూర్తిగా ఉన్న వారికి ఏడు రోజుల్లోగా నోటీసులు పంపుతామని కోర్టుకు ఈసీ తెలిపింది. ఇంతవరకూ ముసాయిదా ఎన్నికల జాబితాలోని 99.5 శాతం ఓటర్లు ఎలిజిబిలిటీ డాక్యుమెంట్లు సమర్పించినట్టు వివరించింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగాంగా క్లెయిమ్స్, అభ్యంతరాలను తెలియజేసేందుకు గడువును పొడిగించాలని ఆర్జేడీ, ఏఐఎంఐఎం దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తాజాగా విచారణ జరిపింది.

## ఓట్ల చోరీపై హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారం- దేశానికి మోదీ మొహాన్ని చూపించలేరు: రాహుల్ గాంధీ



ఓట్ల చోరీకి సంబంధించి త్వరలోనే హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారాన్ని తమ పార్టీ విడుదల చేయబోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వెల్లడించారు. ఆ సమాచారాన్ని తాము విడుదల చేశాక ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇక తన మొహాన్ని దేశానికి చూపించలేరన్నారు. హైడ్రోజన్ బాంబు అనేది ఆటమ్ బాంబు కంటే పెద్దదని, దాన్ని ఎదుర్కొనేందుకు బీజేపీ నేతలు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఓట్ల చోరీతో ముడిపడిన వాస్తవాలను దేశ ప్రజలు తెలుసుకోబోతున్నారని రాహుల్ గాంధీ చెప్పారు. సోమవారం బిహార్‌లోని పాట్నాలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సమావేశంలో ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## షరతులు అతిక్రమిస్తున్నారు జారంగే దీక్షపై హైకోర్టు ఆగ్రహం



**ముంబై:** మరాఠా కోటా ఉద్యమకారుడు మనోజ్ జారంగేనిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరుకుంది. ఓబీసీ కేటగిరిలో మరాఠాలకు రిజర్వేషన్ ఇవ్వాలంటూ ముంబై ఆజాద్ మైదాన్‌లో గత శుక్రవారం నుంచి ఆయన నిరాహార దీక్ష చేస్తున్నారు. దీంతో జనజీవనానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మనోజ్ జారంగేపై ముంబై హైకోర్టు సోమవారంనాడు మండిపడింది. జారంగే సారథ్యంలోని నిరసనలు శాంతియుతంగా లేవని, ఏ షరతుల మీద దీక్షకు అనుమతించామో వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. సిటీ మొత్తం స్తంభించిపోతోందని, దక్షిణ ముంబైలోని కీలక ప్రాంతాలు నిరసనకారులతో నిండిపోతున్నాయని కోర్టు పేర్కొంది. కోటా నిరసలకు వ్యతిరేకంగా ఆర్మీ ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు రవీంద్ర ఘుగే, గౌతమ్ అంఖాడ్‌లతో కూడిన స్పెషల్ బెంచ్ ప్రత్యేక విచారణ జరిపింది. మరాఠాలను కుంబీలుగా గుర్తించి ఓబీసీల్లో చేర్చాలని, అప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో మరాఠాలకు రిజర్వేషన్లు వస్తాయని జారంగే డిమాండ్‌గా ఉంది. తన డిమాండ్ రాజ్యాంగబద్ధమైనదని, కుంబీలు, మరాఠాలు ఒకే సామాజిక వర్గంగా ప్రభుత్వ రికార్డులు కూడా చెబుతున్నాయని ఆయన అంటున్నారు. ప్రభుత్వం తన డిమాండ్లు అంగీకరించకుంటే మంచినీళ్లు కూడా తాగడం మానేస్తానని తాజాగా ఆయన హెచ్చరించారు. మరాఠాలకు రిజర్వేషన్లు సాధించేంత వరకూ ముంబై విడిచిపెట్టే ప్రసక్తే లేదని ప్రకటించారు.

## గేమింగ్ కంపెనీలతో ఐటీ మంత్రితో కీలక చర్చ



**న్యూఢిల్లీ:**దేశంలో వేగంగా పెరుగుతున్న ఆన్‌లైన్ గేమింగ్ రంగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ గేమింగ్ రంగాన్ని నియంత్రణలో ఉంచుతూ, ప్రజలకు నష్టాలు కలగకుండా చూసే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోమవారం ఆన్‌లైన్ గేమింగ్ రంగ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఈ-స్పోర్ట్స్ (ఇంటర్నెట్ ద్వారా ఆడే పోటీ గేమ్స్), మరియు స్నేహితులతో ఆడే సామాజిక గేమ్స్ (సోషల్ గేమ్స్) అభివృద్ధి గురించి ముఖ్యంగా చర్చించారు. ఇటీవల ఆన్‌లైన్ గేమ్స్ విపరీతంగా పాపులర్ అవుతున్నాయి. కొందరు వీటిలో డబ్బు పెట్టి ఆడుతూ నష్టపోతున్నారు. ఇతర మోసాలు కూడా జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వం ఈ రంగాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో ముందడుగు వేసింది. ఈ సమావేశంలో మూడు ప్రధాన విషయాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఆన్‌లైన్ గేమింగ్‌ను ఎలా సురక్షితంగా ఉంచాలి?, డబ్బు పెట్టి ఆడే వినియోగదారుల డబ్బు ఎలా కాపాడాలి?, గేమింగ్ కంపెనీలు భారతదేశ చట్టాలను ఎలా పాటిస్తున్నాయో సమీక్షించాలి? అనే అంశాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ రంగం అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. కానీ అదే సమయంలో ప్రజలకు నష్టం రాకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. వినియోగదారులు పెట్టిన డబ్బు ఎలాంటి మోసాలకు గురికాకుండా ఉండేలా గేమింగ్ కంపెనీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర మంత్రి సూచించారు. ఇప్పటికే కొన్ని కంపెనీలు కొత్త చట్టాలకు అనుగుణంగా మార్పులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటిస్తూ, ప్రజల డబ్బును కాపాడుతూ వ్యవహరించడమే ఈ రంగానికి భవిష్యత్తులో బలమని అధికారులు భావిస్తున్నారు. ఆన్‌లైన్ గేమింగ్ రంగం ఇప్పుడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువతకు ఉపాధిని, ఆదాయాన్ని కలిగిస్తోంది. కాబట్టి దీనిని సరైన మార్గంలో తీసుకెళ్లడం ద్వారా యువతకు మంచి అవకాశాలు అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆటలు ఆడడమే కాదు, వాటిని రూపొందించే టెక్నాలజీ రంగంలో కూడా ఎన్నో ఉద్యోగాలు వస్తున్నాయి.

## దాబా ఓనర్ బైక్‌ను తీసుకెళ్లిపోయిన రాహుల్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం బిహార్?లో ఓటర్ అధికార్ యాత్ర చేపడుతున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఎన్నికల సంఘం చేపట్టడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇందులో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ రాహుల్ యాత్రను ప్రారంభించారు. ఇప్పుడు రాహుల్ యాత్రలో జరిగిన ఘటన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇటీవల దర్భంగా జిల్లాలో రాహుల్ పర్యటించగా, స్థానికంగా ఉన్న ఓ దాబా ఆపరేటర్ బైక్?ను సెక్యూరిటీ సిబ్బంది తీసుకెళ్లిపోయారని ఆరోపణ వెలుగులోకి వచ్చింది. దీంతో అది రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించడమే కాకుండా, భద్రతా వ్యవస్థపై తీవ్రమైన ప్రశ్నలను కూడా లేవనెత్తింది. అసలేం జరిగిందంటే? శుభం సౌరభ్ అనే యువకుడు -27లోని చక్కా ప్రాంతంలో మా దుర్గ దాబాను నడుపుతున్నాడు. అయితే ఓటర్ అధికార్ యాత్ర వేళ, రాహుల్ గాంధీ భద్రత కోసం నియమితులైన భద్రతా సిబ్బంది తన దాబా వద్దకు వచ్చారని శుభం తెలిపాడు. దాబాలో టీ తాగారని చెప్పాడు. ఆ తర్వాత తన పల్సర్ 220 బైక్ అడిగారని సౌరభ్ ఆరోపించాడు. తాను మొదట ఇవ్వడానికి నిరాకరించాడని, ఆ తర్వాత ఒత్తిడి తెచ్చారని శుభం తెలిపాడు. చివరికి బైక్‌ను బలవంతంగా తీసుకెళ్లారని ఆరోపించాడు. తన మామ అనిల్ రాయ్ పేరు మీద బైక్ రిజిస్టర్ అయిందని పేర్కొన్నాడు. అయితే తన వాహనంతో పాటు మరో ఆరుగురు వ్యక్తుల బైక్‌లను కూడా భద్రతా సిబ్బంది తీసుకెళ్లారని, వాటిలో ఆరు బైక్‌లు రోడ్డు పక్కన కనిపించాయని చెప్పాడు. "నేను 27 చక్కా సమీపంలోని నా దాబాలో ఉన్నా. అక్కడ సెక్యూరిటీ గార్డులు టీ తాగి, ఆపై బైక్ కోసం అడిగారు. మొదట నిరాకరించినప్పటికీ, నాపై ఒత్తిడి తెచ్చి బైక్‌ను తీసుకున్నారు. నా వాహనంతోపాటు మరో ఆరు బైక్‌లను కూడా తీసుకెళ్లారు. వాటిలో ఆరు రోడ్డు పక్కన కనిపించాయి, కానీ నా బైక్ ఎక్కడా కనిపించలేదు"-శుభం సౌరభ్, దాబా యజమానిఅయితే రాహుల్? యాత్రకు సంబంధిచిన భద్రతా సిబ్బంది కాల్ రికార్డింగ్‌లు కూడా తన వద్ద ఉన్నాయని శుభం చెప్పాడు. బైక్ కోసం శుభంతోపాటు అతడి కుటుంబసభ్యులు ముజఫర్‌పుర్, సీతామర్హి, మోతీహారి, ఢాకా వంటి వంటి జిల్లాల్లో వెతికారు. కానీ వాహనం ఎక్కడా దొరకలేదని, ఇప్పటివరకు 15 నుంచి 20 వేల రూపాయలు ఖర్చు చేశామని తెలిపాడు రాహుల్ ఓటర్ అధికార్ యాత్రపోలీసులకు ఫిర్యాదుకాగా, బైక్? విషయంలో స్థానిక, పోలీసులకు ఫిర్యాదు చేశానని శుభం పేర్కొన్నాడు, కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదని ఆరోపించాచు. మొత్తం సంఘటనకు సంబంధించిన కొంతమంది భద్రతా సిబ్బంది కాల్ రికార్డింగ్‌లు తన వద్ద ఉన్నాయని, దీని కారణంగా ఆ విషయం మరింత తీవ్రంగా మారిందని చెప్పాడు. కాంగ్రెస్ నాయకుడు మదన్ మోహన్ ఝా నంబర్‌ను ఒక సెక్యూరిటీ గార్డు తనకు ఇచ్చాడని, ఆయనను సంప్రదించానని పేర్కొన్నాడు. ఆయన దర్భంగాకు వచ్చినప్పుడు మాట్లాడుతానని హామీ ఇచ్చారని చెప్పాడు.

## సెప్టెంబర్ 1 తర్వాత కూడా అభ్యంతరాలు స్వీకరిస్తాం : ఈసీ




**బిహార్ :** బిహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు చేర్పుల దరఖాస్తులను సెప్టెంబర్ 1 తేదీ తర్వాత కూడా తీసుకుంటామని ఈసీ వెల్లడించింది. అయితే వాటిని ఓటర్ జాబితా ఖరారైన తర్వాతే పరిగణనలోకి తీసుకుంటామని సుప్రీంకోర్టుకు తెలిపింది. అభ్యంతరాలకు గడువును పొడిగించడం వల్ల ఓటర్ తుది జాబితా రూపకల్పనపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఓటర్ జాబితా ముసాయిదాపై అభ్యంతరాలను స్వీకరించేందుకు సెప్టెంబర్ ఒకటి వరకు ఉన్న డెడ్‌లైన్‌ను పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్లను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే, సెప్టెంబర్ 30 తర్వాత కూడా ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకు ఎన్నికల సంఘం తెలిపింది. ఇప్పటివరకూపై అభ్యంతరం తెలుపుతూ ఆర్జేడీ 10 దరఖాస్తులు మాత్రమే సమర్పించిందని సుప్రీంకోర్టుకు ఈసీ వివరించింది. బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీకి ఆదేశాలు ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరమని జస్టిస్ సూర్యకాంత్ జస్టిస్ జ్యోమలా బాగ్చితో కూడిన ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. న విశ్వాసానికి సంబంధించిన సమస్యగా అభివర్ణించింది. దీనిపై వస్తున్న వాదనలు, అభ్యంతరాలను ఓటర్లు, రాజకీయ పార్టీలు నివృత్తి చేసుకునేందుకు పారాలీగల్ వాలంటీర్లను నియమించాలని బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీని ఆదేశించింది. దీనిపై రహస్య నివేదికలను జిల్లా జడ్జీలకు సమర్పించాలని పారాలీగల్ వాలంటీర్లకు ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. వాటిని ఈనెల 8న పరిశీలిస్తామని తెలిపిందిసెప్టెంబర్ 1 వరకు డెడ్ లైన్ ె ట్టిన ఈసీ బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదా జాబితాను ఆగస్టు 1న ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీనిని ప్రధాన రాజకీయ పార్టీలకు అందించడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో పెట్టింది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 1లోగా తెలియజేయాలని పేర్కొంది.'89 లక్షల ఫిర్యాదులను ఈసీ తిరస్కరించింది'మరోవైపు బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అవకతవకలపై తమ పార్టీకి చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల సంఘానికి 89 లక్షల ఫిర్యాదులు సమర్పించారని సీనియర్ నాయకుడు పవన్ ఖేడా చెప్పారు. అయితే వాటన్నింటినీ ఈసీ తిరస్కరించిందని తెలిపారు. ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరగడంతో ఈసీ ఉద్దేశాలపై తమకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. బిహార్‌లో ప్రక్రియ మరోసారి నిర్వహించాలని డిమాండ్ చేశారు. 90వేల 540 బూత్‌ల నుంచి 65 లక్షల మంది బిహార్ ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారని తెలిపారు. ఒక్క ఓటరుకు రెండు ఎపిక్ నంబర్లు కేటాయించినా కేసులు చాలా ఉన్నాయని అన్నారు. అయితే, ఓటర్ల తొలగింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇప్పటి వరకు కాంగ్రెస్ నుంచి ఒక ఫిర్యాదూ రాలేదని బిహార్ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం పేర్కొంది.

## పీటర్ నవారో 'బ్రాండోమాట్' వ్యాఖ్యలను తప్పుపట్టిన హర్దీప్ సింగ్ పూరీ



**రష్యా :** వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన 'బ్రాండ ోమాట్' వ్యాఖ్యలను కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తప్పుపట్టారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురు కొనుగోలులో భారత్ ఎలాంటి నియమాలను ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. భారత ఇంధన వాణిజ్య విధానం ప్రపంచ మార్కెట్‌ను స్థిరంగా ఉంచడంలో.. ధరలను నియంత్రించడంలో సహాయపడిందని ఆయన స్పష్టం చేశారు. లాండ్రోమాట్ అంటే అనుమానాస్పద వస్తువులను చట్టబద్ధంగా కనిపించేలా చేసే ప్రక్రియ లేదంటే ప్రదేశం అని అర్థం. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి చాలా కాలం ముందు నుంచే భారత్ ప్రపంచంలో నాల్గో అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశంగా ఉందని.. యుద్ధం తర్వాత కూడా భారతదేశం ఎగుమతులు.. లాభాలు దాదాపు అలాగే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. భారత్ రష్యన్ చమురు కోసం 'లాండ్రోమాట్'గా మారిందని కొందరు ఆరోపిస్తున్నారని.. దీనికంటే తప్పు మరొకటి ఉండదని ఆయన ఓ వ్యాసంలో పేర్కొన్నారు. 'ఉక్రెయిన్ యుద్ధం తర్వాత భారతదేశం రష్యన్ చమురు దిగుమతి ఒక శాతం నుంచి 40శాతం పెరిగింది. ఎందుకంటే పాశ్చాత్య దేశాలు రష్యాపై విధించిన ఆంక్షల తర్వాత.. భారతదేశం భారీ తగ్గింపుతో చమురును తీసుకుంటుంది. భారత్ చౌకగా ఇంధనాన్ని పొందుతుంది' అంటూ ట్రంప్ పరిపాలన విమర్శించింది. రష్యన్ చమురును శుద్ధి చేసి యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేసి భారత్ లాభాలను ఆర్జిస్తోందని ఆరోపించింది. అయితే, పీటర్ నోవారో గత వారంలో ఉక్రెయిన్ యుద్ధాన్ని 'మోదీ యుద్ధం'గా అభివర్ణించారు. భారత్.. రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 'యుద్ధ యంత్రం'కి నిధులు సమకూరుస్తోందని ఆరోపించారు. ఇరాన్, వెనిజులా లాగా రష్యన్ చమురుపై ప్రత్యక్ష నిషేధం లేదని చమురు సరఫరాను కొనసాగించడం, రష్యా ఆదాయాన్ని పరిమితం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్ ప్రతి లావాదేవీలు చట్టబద్ధమైనవని స్పష్టం చేశారు. భారత్ చట్టబద్ధమైన షిప్పింగ్, భీమా, సర్టిఫైడ్ వ్యాపారులు, పరీక్షించిన మార్గాల ద్వారా మాత్రమే వ్యాపారం చేసిందన్నారు.

## ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూప్రకంపనలు 622కు చేరిన మృతుల సంఖ్య



**ఆఫ్ఘనిస్తాన్:** ఆఫ్ఘనిస్తాన్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. భారీ భూప్రకంపనల కారణంగా వందలాది మంది మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లో భూప్రకంపనలు వచ్చాయి. రిక్టార్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 6.3గా నమోదైంది. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పటి వరకు 600 మందికిపైగా చనిపోయినట్లు తెలుస్తోంది. మరో 400 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారితో అక్కడి ఆస్పత్రులు నిండిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు ఊపందుకున్నాయి. ఆరోగ్య శాఖ అధికార ప్రతినిధి షరాఫత్ జమాన్ మాట్లాడుతూ.. 'చాలా ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారు. భూప్రకంపనలు సంభవించిన ప్రదేశాన్ని చేరుకోవటం చాలా కష్టమైన పనిగా మారింది. అయినప్పటికీ సహాయక బృందాలు అక్కడే ఉండి చురుగ్గా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి' అని అన్నారు. ఆఫ్ఘనిస్తాన్ హోమ్ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం మృతుల సంఖ్య 622కు చేరినట్లు రాయిటర్స్ పేర్కొంది. కాగా, ఆఫ్ఘనిస్తాన్‌లో వచ్చిన భూ ప్రకంపనల ధాటికి పాకిస్తాన్‌తోపాటు ఉత్తర భారతదేశంలోనూ ప్రకంపనలు సంభవించాయి. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో ప్రకంపనలు వచ్చాయి. భవనాలు కంపించటంతో జనం భయంతో వీధుల్లోకి పరుగులు పెట్టారు. రెండేళ్ల క్రితం ఇంతకు మించిన ఘోరం2023లో ఆఫ్ఘనిస్తాన్‌లో ఇంతకు మించిన ఘోర విషాదం చోటుచేసుకుంది. భారీ భూప్రకంపనలు వచ్చాయి. రిక్టార్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 6.3గా నమోదైంది. ఆ సమయంలో తాలిబన్ రిపోర్టు ప్రకారం.. 4 వేల మంది దాకా ప్రాణాలు కోల్పోయారు. యునైటెడ్ నేషన్స్ లెక్కల ప్రకారం కనీసం 1,500 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆఫ్ఘనిస్తాన్ భూప్రకంపనలకు అడ్డాగా మారిపోయింది. మరీ ముఖ్యంగా హిందూ ఖుష్ పర్వతాల పరిధిలో ఎక్కువగా భూప్రకంపనలు వస్తున్నాయి.

# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !



కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహా రాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమిషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివవ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి.

---

**చంద్రబాబు రాజకీయ ప్రస్తానంలో ఎన్నో మైలురాళ్లు**

**హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి**

**ఉమ్మడి ఎపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం**

**అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు**

# ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల అనుభవం


**అమరావతి,సెప్టెంబర్1:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకోవాల్సిందే. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు ÷రిదటిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.. తెలుగు రాష్ట్రాల ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ-, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిందని



పేర్కొన్నారు లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ- నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ- రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు- ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు- అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..

---

# రష్యా చమురుతో భారత్ వ్యాపారం



**పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం**

**మరోమారు నోరుపారేసుకున్న నవారో**

**వాషింగ్టన్,సెప్టెంబర్1:** అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశం లోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమ య్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు-కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు- రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు- భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకు ంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది.

## బాసర సరస్వతి దేవస్థానానికి ప్రత్యేక అధికారిగా భైంసా సబ్ కలెక్టర్ నియామకం.



**నిర్మల్:** జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానానికి గత రెండేళ్లుగా రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేని నేపథ్యంలో ఆలయ పరిశుభ్రత, నిర్వహణపై ఫిర్యాదులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఆలయ వ్యవస్థను బలోపేతం చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సబ్ కలెక్టర్ బాసర దేవస్థానం యాజమాన్యంతో సమన్వయం చేస్తూ ఆలయ పరిశుభ్రత, భద్రత, ప్రజా సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్య పండుగలు, భక్తుల రద్దీ సందర్భాలలో జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా సమన్వయంతో పనిచేస్తూ ఆలయ పరిపాలనలో అభివృద్ధి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

## కొందుర్గు సిపిఐ మండల కార్యదర్శి బాగళ్ల నరసింహను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం హీనమైన చర్య

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య**



**షాద్ నగర్ సెప్టెంబర్ 01:**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి భాగాల నరసింహను మహాదేవపూర్ తన ఇంటి దగ్గర పోలీసులు ఎలాంటి సమాచారం లేకుండా వెళ్లి హౌస్ అరెస్ట్ చేయడం అనేది హీనమైన చర్య అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొందుర్గు మండల ఇన్చార్జి బుద్ధుల జంగయ్య మండిపడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎలాంటి పోరాటాలకు ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకుండానే పోలీసుల అత్యుత్సాహంతో హౌస్ అరెస్ట్ చేయడమైనది సరైనది కాదు కమ్యూనిస్టు పార్టీ నాయకులకు కార్యకర్తలకు పోరాటాలు కొత్తవి కావు అరెస్టులేమి కొత్తవి కాదు కానీ ఎలాంటి పోరాటాలు నిర్వహించకుండానే అరెస్టు చేయడం అనేది పోలీసుల అత్యుత్సాహానికి నిదర్శనం అన్నారు అత్యుత్సాహం ప్రదర్శించేముందు ఏ కార్యక్రమం ఉంది ఎందుకోసం అరెస్టు చేయాల్సి వస్తుంది అనేది కూడా పోలీసులకు అవగాహన ఉండాలి అదేమీ లేకుండా సమాచారం ఇవ్వకుండా అరెస్టు సరైనది కాదు ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

## ప్రజావాణికి 45 ఫిర్యాదులు






**నారాయణపేట్ జిల్లా** / ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం,నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో మరియు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర´మానికి 45 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ ఫీల్డ్ విజిట్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న ఎస్ సి గురుకుల బాలుర పాఠశాలను ఎక్కడికి తరలించవద్దని

**కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు**






**షాద్ నగర్ సెప్టెంబర్ 01**:షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను కొందరు నాయకులు అదే విద్య వ్యవస్థలో ఉన్న స్వార్థపరులు కొన్ని చిన్న చిన్న విషయాలను సృష్టించి వాటినీ బూచిగా చూపించి కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలను వాళ్లకు అనుకూలంగా ఉన్న ప్రదేశాలకు తరలించే కుట్ర జరుగుతున్నందున ఎస్ సిబాలుర గురుకుల పాఠశాలను కొందుర్గు మండలం కేంద్రం నుంచి తరలిస్తే విద్యార్థులు మానసిక వేదనకు గురై విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తును మరియు వారి తల్లిదండ్రులకు ఇబ్బందులు కలవకుండా కొందుర్గు మండల కేంద్రంలో కొనసాగేటట్లుగా తమరు విద్యాశాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా తమరికి వేడుకుంటున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు ఈ కార్యక్రమంలో సింగపాగ జంగయ్య, రమేష్, మల్లేష్, శ్రీనివాస్, యాదయ్య పాల్గొన్నారు.

## త్రిశూల్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**అన్నదాత జర్నలిస్ట్ ఆమేడ నాగరాజు దంపతులు.**



**కురవి :** కురవి మండలంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహిస్తుండగా ఇందులో భాగంగా గ్రామ ఏడో వార్డు ( నీల్ల ట్యాంకు ) ఖమ్మం రోడ్డునా త్రిశూల్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండ´పం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. అన్నదాన దాత జర్నలిస్ట్ ఆమెడ నాగరాజు కుటుంబ సభ్యుల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు,భక్తిశ్రద్ధలతో ఆ గజాననునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మామిడి నవీన్,రచ్చ అనిల్ చేన్నబోయిన రవి చేన్నబోయిన వీరేందర్, పాశం వినోద్, విద్యాసాగర, చేన్నబోయిన చింటూ, చెన్నబోయిన రవీందర్,అల్లి వీరన్న, అప్పాల పునేష్, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుడి కుటుంబాని పరామర్శ

**గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్**
**కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం-ఇంటికన్నె గౌడ కులస్తులు**
**అనంతరం బొందయ్య గౌడ్ కుటుంబానికి 1 క్వింటా బియ్యం అందజేత**



**కేసముద్రం** :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గంధసిరి బొందయ్య గౌడ్ అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి బొందయ్య గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అందుబాటులో లేకున్నా గౌడ కులస్తుల చేత ఒక క్వింటా బియ్యం వారి కుటుంబానికి అందజేశారు. గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు పెద్దలు మాట్లాడుతూ.ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధసిరి మల్లేష్, దొమ్మాటి శ్రీకాంత్,గంధ సిరి అనిల్ కుమార్, పవన్ కుమార్,నల్ల మాస సందీప్,చిర్ర సాయి,చిర్ర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.









**నిర్మల్:** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు., మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఆదేశించారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులు వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డీజే లకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా** /నారాయణపేట జిల్లాలో డీజే లకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో తమ పండగలు జరుపుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలను నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. డీజే వలన శబ్ద కాలుష్యం పెరిగి చిన్న పిల్లలు విద్యార్థులు, వృద్ధులు, రోగులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరియు హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఉన్నందున, అలాగే డీజే సంస్కృతి యువతలో తప్పుదారి పట్టించే పరిస్థితులను సృష్టిస్తుందని అందువల్ల డి జేల వినియోగాన్ని పూర్తిగా జిల్లాలో నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా జిల్లా పరిధిలో పలుమార్లు హిందూ ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి డీజేలు నిషేధించడమైనదని తెలిపి, ఆర్డిఓ ఆర్డర్ కాపీ అందరికీ ఇచ్చిన కొందరు కావాలని డీజే లను పెట్టినందున జిల్లా పరిధిలో నారాయణపేట టౌన్ -02, రూరల్ పోలీస్ స్టేషన్లో-03, దామరగిద్దలో - 02, మద్దూర్ లో - 01 మొత్తం 08 డీజే లను సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి నారాయణపేట జిల్లాకు డిజెలు రాకుండా మొత్తం ఐదు బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా డీజే లు పెడితే వాటిని సీజ్ చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి డీజేలను చూపించి నాలుగు బాక్సుల కొద్దీ ఎక్కువ సౌండ్ బాక్స్ లు ఉన్న వాటిని సీజ్ చేస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ డీజె ల సంస్కృతికి స్వస్తి చెప్పి మన సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకుందాం అని కోలాటం, బ్యాండ్, డప్పు వాయిద్యాలతో ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలని డీజెలను విడనాడి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ





**నారాయణపేట్ జిల్లా** / జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 07 మంది ఫిర్యాదులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు ఎఫ్ ఐ ఆర్ కాపీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు

# కొత్తగూడెం ఏరియాలోని NCWA ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేసిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్



**ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 01)** కొత్తగూడెం ఏరియాలోని NCWA ఉద్యోగులకు 01.09.2025 నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీమ్/ టైం బౌండ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం 35 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు వారిని ఈరోజు జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి/ సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా ఈరోజు అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈరోజు ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహతో, మరియు డివైపిఎం జి. హరీష్ మరియు ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, మరియు ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## నియోజకవర్గ నాయకులు నందిగం బాబి



**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం అల్లరాల గూడెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లో పాల్గొని పెన్షన్లు పంపిణీ చింతలపూడి నియోజకవర్గ నాయకులు నందిగం సీతారాం తిలక్ (బాబీ) ఈ కార్యక్రమంలో ముందుగా సెక్రెటరీ పెన్షన్దారులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం లో అపశృతి క్షత్రగాతులను పరామర్శించిన మంత్రి సవిత





**అనంతపురం :**శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో నిన్నటి రాత్రి వినాయక నిమజ్జంలో ట్రాక్టర్ కిందపడి మారుతి అనే వ్యక్తి మృతి చెందారు అదేవిధం గా పలువురు ఈ ఘటనలో గాయపడ్డారు చికిత్స పొందుతూ మారుతి అనే వ్యక్తి మరణించారు. హిందుపురం లోని ప్రభుత్వం ఆస్పత్రిలో భౌతిక కాయనికి నివాళులర్పించిన మంత్రి సవితమ్మ అంతక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గాయపడి చికిత్స పొందుతూ ఉండగా అక్కడికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చు చూడటం లేదు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం :** మెరుగైన వైద్య సేవలతో పాటు సీఎంఆర్ ఎఫ్ కింద సాయం అందిస్తోందని సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత5మందికి రూ. 2.76లక్షల చెక్కుల పంపిణీ చేశారు ఎమ్మెల్యే సునీతమాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చులు చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్దిదారులకు ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన 5మందికి 2లక్షల, 76వేల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి.వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు. కష్ట సమయంలో తమకు సాయం అందించినందుకు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరకీ మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎక్కడైనా ఆరోగ్య శ్రీ వర్తించని పక్షంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో ఎంతో మందికి ఈ సాయం అందిందన్నారు.అడిగిన వెంటనేస్పందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపారు..

## బి జె పి పార్టీ నూతన రాష్ట్ర కమిటీ సభ్యులకి శుభాకాంక్షలు తెలిపిన నార్పల మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి.





**అనంతపురం :**భారతీయ జనతా పార్టీ నార్పల మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ కమిటీ లో కొత్తగా నియమించబడిన రాష్ట్ర సెల్స్ కన్వినర్గా చిరంజీవి రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా సంధిరెడ్డి శ్రీనివాస్ పదవులు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పార్టీని మరింత బలపరచడానికి, అభివృద్ధి దిశగా ముందుకు నడిపించడానికి కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా నియమితులైన రాష్ట్ర కమిటీ సభ్యులను అభినందిస్తూ, భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తామని నార్పల బీజేపీ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దామోదర్, బీజేపీ యువనాయకులు వినోద్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## తక్కల్లపల్లి ఎస్సీ కాలనీ పై ప్రభుత్వ అధికారులకు చిన్న సూపా సిపిఐ




**అనంతపురం :** పుట్లూరు మండలంలోని తక్కళ్లపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి,బాలు అధ్యక్షతన గ్రామ సచివాలయం వద్ద ఎస్సీ కాలనీ సైడ్ కల్వలు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలనీ ధర్నా,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పుట్లూరుమండల సిపిఐ కార్యదర్శి డి పెద్దయ్య పాల్గొని మాట్లాడుతూ!పుట్లూరు మండలం లోని తక్కళ్లపల్లి ఎస్సీ కాలనిలపై సంబంధి త అధికారులకు చిన్నచూపు ఎందుకుఅని కాలనీలోని తూర్పు పాల్యం పరమటి పాల్యం లో సైడ్ కాలువలు లేక చిన్నపాటి వర్షం వచ్చిన వర్షపు నీరు కుంటల వల్లే కాలనీలో ఉంటు న్నాయి.ఈ వర్షాకాలం దోమ కాటు వల్ల సీజన్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కావున వెంట నే ఎస్సీ కాలనీలో సైడ్ కాలువలు ఏర్పాటు చేసి మురికి నీరు నిలబడకుండా చేయాలి. అలాగే ప్రభుత్వం నిర్మించిన నీటి ట్యాంకులు వృధాగా ఉన్నాయి. ట్యాంకు పక్కలో ఉన్న బోరు మరమ్మత్తులు చేసి ప్రభుత్వ ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులు నీరు అందించాలి,కాలనీ వ్యాప్తంగా వీధిలైట్లు లేక సికటి పడిందంటే కాలనీవాసులు ఇండ్లలో నుంచి బయటికి రావాలంటే భయ భ్రాంతులు చెందుతున్నారు. ఎందుకంటే కాలని వ్యాప్తంగా ఎక్కడ చూసినా కంపచెట్లు వేపుగా పెరిగి ఆ కంపచెట్ల నిండా విషపురుగులు (పాములు) తిరుగుతుండడంతో చీకటి పడితే కాలనీ వాసులు బయటకు రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే వీధిలైట్లు బిగించి కాలనీలో ఉన్న కంపచెట్లు తొలగించి కాలనీవాసులు ఆదుకోవాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోరుతున్నాం. లేనిపక్షంలో కాలనీవాసులతో కలిసి మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని సంబంధిత అధికారులను హెచ్చరిస్తూ సచివాలయం వద్ద నిరసన చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో వెంకటశివ,ఓ.ఓబులపతి, నడిపి నారాయణ, వెంకటేష్,పాండు, నాగరాజు, ప్రభాకర్, నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు.

# 'సూపర్‌ఫుడ్'గా కొబ్బరి ప్రయోజనాలు ఎన్నో..!

**(02 సెప్టెంబర్ "ప్రపంచ కొబ్బరి దినోత్సవం" సందర్భంగా)**

వృక్షశాస్త్రం ప్రకారం, కొబ్బరి ఒక విత్తనపు గింజ, నట్ మాత్రమే కాకుండా ఒక సువాసన, అద్భుత ఔషధ గుణం కలిగిన పండుగా కూడా పరిగణించబడుతుంది. ఇలాంటి విత్తనపు గింజ, పండుగా కూడా ఉపయోగపడే వ్యవసాయ ఉత్పత్తులు "డ్రూప్" వర్గంగా కూడా వర్గీకరిస్తారు. అత్యంత పోషక విలువలు కలిగిన కొబ్బరిని "సూపర్‌ఫుడ్"గా భావిస్తారు. కొబ్బరి ప్రాధాన్యాన్ని గుర్తించిన "ఏసియా పసిఫిక్ కోకోనట్ కమ్యూనిటీ" చొరవతో ప్రతి ఏట 02 సెప్టెంబర్ రోజున "ప్రపంచ కొబ్బరి దినోత్సవం" లేదా "వరల్డ్ కోకోనట్ డే" పాటించడం ఆనవాయితీగా వస్తోంది. కొబ్బరి ఉత్పత్తులు ఆర్థిక, సామాజిక, పర్యావరణ ప్రాధాన్యత ను కలిగి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 12 మిలియన్ హెక్టార్లలో 67 బిలియన్ల కొబ్బరిని దాదాపు 90కి పైగా దేశాలు ఉత్పత్తి చేస్తున్నాయి. అత్యధికంగా కొబ్బరికాయలను ఇండోనేషియా పండిస్తుండగా, మూడవ అతి పెద్ద ఉత్పత్తి నమోదు చేస్తున్న దేశంగా భారత్‌కు పేరుగాంచింది.

**కొబ్బరికాయల బహుళ ప్రయోజనాలు:**

ఆంటీ-వైరసల్, ఆంటీ-మైక్రోబియల్, ఆంటీ-ఫంగల్ ధర్మాలు కలిగిన కొబ్బరిలో పీచుపదార్థాలు, విటమిన్ బి6, ఖనిజ లవణాలు (ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, జింక్, సిలెనియం, ఫాస్ఫరస్ లాంటి) మెండుగా ఉంటాయి. ఉష్ణమండల ప్రాంతాల్లో పండే కొబ్బరిని ఉపయోగించి "పినా కొలాడ" అనబడే పానీయాన్ని కూడా తయారు చేస్తారు. కొబ్బరి పాలతో ఐస్‌క్రీమ్స్, సాసులు, పచ్చళ్లు, స్వీట్స్, సోప్స్ కూడా తయారు చేస్తారు. కొబ్బరి నీళ్లతో బహుళ ప్రయోజనాలను పొందవచ్చు. కొబ్బరి నూనెను వంటల్లో, చర్మ – కేశాల సౌందర్యానికి ఉపయోగిస్తారు. కొబ్బరిలో అత్యంత ప్రయోజనకర "మీడియం-చైన్ ట్రైగ్లిజరైడ్స్" ఉండడం వల్ల బరువు అదుపు చేయడం, సులభంగా జీర్ణం కావడం, చర్మాన్ని మృదువుగా ఉంచడం, కేశాలకు మేలు చేయడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. కొబ్బరి పెంకులతో చార్‌కోల్, బయోఫ్యుయల్, కుండలు చేయడం కూడా జరుగుతుంది. కొబ్బరి పీచును పరుపులు, డోర్‌మ్యాట్స్, తాళ్లు లాంటి ఉత్పత్తులు కూడా తయారు చేస్తారు. కొబ్బరిలో ఉన్న అరుదైన లారిక్ ఆమ్లం ఔషధంగా పని చేస్తుంది. కొబ్బరి ఆకులతో బుట్టలు, చీపుర్లు, చాపలు కూడా తయారు చేయడం జరుగుతుంది. ప్రపంచ కొబ్బరి దినోత్సవం వేదికగా కొబ్బరి సాగులో సవాళ్లు, కొబ్బరి ఆధార కార్యక్రమాలు, చర్చలు, వంటల పోటీలు, పరిశోధనలు, కొబ్బరి ఆధార పరిశ్రమల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. కొబ్బరి కాయలను పూజలో పరమ పవిత్రంగా ఉపయోగిస్తారు. ఇష్టదైవానికి కొబ్బరికాయ కొట్టి నైవేద్యంగా సమర్పిస్తారు.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి .

## సున్నిమర్కజీ మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్

**వందలాదిగా హాజరైన విద్యార్థులు**





**కరీంనగర్, సెప్టెంబర్ 01:-**రబివుల్ అవ్వల్ మాసం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్క రించుకొని ఆదివారం పట్టణంలోని గ్రీన్ ల్యాండ్ హై స్కూల్, పాపులర్ హైస్కూల్లో.. సున్ని మర్కజి మీలాద్ కమిటీ కరీంనగర్ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై, దీని ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అబ్దుల్ కరీం జాహెద్ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమానికి దాదాపు 300మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సయ్యద్ హబీబుద్దీన్ ఖాద్రీ మాట్లాడుతూ సున్ని మర్కజీ మిలాద్ కమిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను రాబోయే తరాలకు, యువతకు తెలపాల్సిన బాధ్యతను విద్యార్థుల మేదస్సు పెంచేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉందన్నారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులకు త్వరలో బహుమతులు ప్రధాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సున్ని మర్కజి మీలాద్ కమిటీ సభ్యులు అబ్దుల్ కరీం జాహెద్, మౌలానా అబుల్ కలాం మిస్బాహి, సయ్యద్ హబీబుద్దీన్ ఖాద్రి, సయ్యద్ సలీముల్లా ఖాద్రి, సయ్యద్ రహ్మతుల్లా ఖాద్రి, సయ్యద్ బిలాలుద్దీన్ ఖాదిరి, తఖీఉల్లా ఖురేషి, సయ్యద్ తౌఖీర్, సయ్యద్ షాదాబ్ ఖాద్రి, సయ్యద్ బిలాల్, సయ్యద్ ఫాజిల్, ఉమర్ ఖాద్రి, మహమ్మద్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్



**ఏలూరు జిల్లా :**సామాజిక పెన్షన్లకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశమే.దేశంలో ఎక్కడ లేనివిధంగా ఏపీలో అధిక శాతంలో పెన్షన్లు - వైసిపి హయాంలో మాదిరిగా పెన్షన్ పెంపులో మోసం చేయలేదు - ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంపు- పెన్షన్ల విషయంలో వైసిపి దిగజారుడు రాజకీయం చేస్తుంద- వైసిపి అనేది మాయ మాటల పునాదులపై స్థాపించిన పార్టీ- అర్హత గల ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం- రీ వెరిఫికేషన్ లో ఏ ఒక్కరికీ పెన్షన్ విషయంలో అన్యాయం జరగదు- ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం- వైసిపి అబద్ధ ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్సామాజిక పెన్షన్లకు శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.1984 మొదలైన రూ. 30తో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పెన్షన్లు ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు.చింతలపూడి నియోజకవర్గమైన కామవరపుకోట మండలం కొండగూడెం గ్రామంలో సోమవారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ 2019నుంచి 2024వరకు సీఎంగా ఉన్న జగన్మోహన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచి రూ 3000చేస్తానని చెప్పి, ఏడాదికి రూ 250చొప్పున పెంచారని అన్నారు. అయితే పెన్షన్ రూ 4000 చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం వెంటనే రూ 1000పెంచి నాలుగు వేల రూపాయలు చేసారని, వైసిపి మాదిరిగా మోసం చేసి, ఏడాదికి రూ 250చొప్పున పెంచలేదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పెన్షనర్లకు వివరించారు. అలాగే వికలాంగ పెన్షన్లు రూ 3000నుంచి రూ 6000, సంపూర్ణ వైకల్యం ఉంటె రూ 5000నుంచి రూ 15000చేసి, కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించిందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ చెప్పారు. అయితే రీ వెరిఫికేషన్ పేరుతొ పరిశీలించి సర్టిఫికెట్లు ఇస్తూ, ఒకవేళ ఎక్కడైనా తేడా జరిగితే మళ్ళీ అప్పీల్ చేసుకోమని అవకాశం కల్పించిన విషయం గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. అయితే దీనిపై గత 15రోజులుగా పెన్షన్ పోయింది, పెన్షన్ తీశారు అంటూ వైసిపి వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వానికి ఓటు వేయడం వలన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పెన్షన్ తీసేశారని వైసిపి దిగజారుడు రాజకీయం ఆడుతూ, పెన్షనర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన వైసిపి తీరుని ఎండగట్టారు.వెరిఫికేషన్ చేసి అర్హత గల ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం పెన్షన్ ఇస్తుందని, ఎవరికీ అన్యాయం జరగదని ఆయన స్పష్టం చేసారు. ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఆయన అన్నారు. వైసిపిలో పెన్షన్లు అదనంగా పెంచలేదు సరికదా ఉన్నవి తీసేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంటిపెద్ద మరణిస్తే వెంటనే అతడి భార్యకు పెన్షన్ ఇచ్చామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో మరింత రాష్ట్ర అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు డిప్యూటీ సీఎం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు,

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులు పునరుద్ధరించాలి




**ఏలూరు జిల్లా :**భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) చింతలపూడి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మార్కెట్ యార్డ్ నందు ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి చేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధం చాలని పెండింగ్లో ఉన్న 42 వేల క్లైమ్లను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టా మని దాన్లో భాగంగా ఈరోజు చింతలపూడిలో భవన నిర్మాణ కార్మికుల చేత పోస్ట్ కార్డు ఉద్యమం ప్రతి గ్రామంలో నిర్వహి స్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలా దిమంది సభ్యత్వంతో కూడిన సంక్షేమ బోర్డును పరిరక్షిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికి 14 మాసాలు కావస్తున్నా సంక్షే మ బోర్డుపై కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం దారుణం అన్నారు తక్షణం సంక్షేమ బోర్డును పునరు దించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమం లో చింతలపూడి భవన నిర్మాణ కార్మికులు జూపూడి వసంత కొలుకు పాము శ్రీను చంద్రు కృష్ణ బజార్ కృష్ణ వెంకటరమణ మాదాసు రాజారావు కొమ్మన గోపి తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తూ రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్నాడు దగ్గుపాటి



**అనంతపురం :**గతంలో 7కోట్లు ఆదాయం వచ్చే చోట.. 30లక్షల ఖర్చు వచ్చేలా చేశాడుజగన్ రెడ్డిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలుచేశారు 9, 31వ డివిజన్లు, రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్ లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటిఇంటింటికీ వెళ్లి పింఛన్లు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పింఛన్ దారులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు.1వ తేది ఇంటి వద్దకే పింఛన్లు అందించడంపై హర్షం వ్యక్తమవుతోందని ఎమ్మెల్యేఅర్బన్ నియోజకవర్గంలోనే ప్రతి నెల 12.72కోట్ల పింఛన్లు అందిస్తున్నాంజిల్లాలో 125కోట్ల రూపాయలు పింఛన్లు అందిస్తున్నాంఅధికారంలోకి వచ్చిన వెంటనే 5కీలక హామీలు నెరవేర్చాం పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి చేశామని తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15వేలు ఆర్థిక సాయం చేశామని ఆగష్టు 15నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం ఏడాదిలోనే 10లక్షల కోట్ల పెట్టుబడులు, 10లక్షల ఉద్యోగాలు కల్పించా అని దగ్గుపాటి తెలిపారు రానున్న నాలుగేళ్లలో 30లక్షల ఉద్యో గాలు కల్పిస్తామని హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి రెట్టింపు స్థాయిలో నీరు తెస్తున్నామన్నారు ఇప్పుడు శ్రీశైలం నుంచి కుప్పం వరకు నీరు తీసుకెళ్లామని జగన్ రెడ్డి పాలనలో కనీసం తట్టెడు మట్టి ఎత్తలేదుఅక్టోబర్ 2నాటికి డపింగ్ యార్డ్ ను తరలిస్తాం అనంతపురాన్ని రాష్ట్రంలోనే నెంబర్-1 గ నిలుపుతామని రుషికొండ నుంచి ప్రభుత్వం నెలకు 7కోట్ల ఆదాయం వచ్చేదని ఇప్పుడు తన రాచరికపు పాలన కోసం ప్యాలెస్ కట్టుకున్నాడని దాని వలన 30లక్షల ఖర్చు అదనపు భారమవుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు

## పెన్షన్ డబ్బులతో సచివాలయ లైన్ మెన్ పరార్ పోలీసులకు ఫిర్యాదు

**మదనపల్లి :** కురబలకోట మండలంలో వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం అందజేసే పింఛన్ డబ్బులతో ఉద్యోగి పరారైన సంఘటన అన్నమయ్య జిల్లాలో చోటు చేసుకొంది. కురబలకోట ఎంపీడీఓ గంగయ్య తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. అంగళ్లుకు చెందిన వెంకటేష్.కురబలకోట మండలం తెట్టు సచివాలయంలో లైన్ మెన్ గా పనిచేస్తున్నాడని అయితే ఎన్టీఆర్ భరోసా సామజిక పింఛన్ల పంపిణీలో భాగంగా తెట్టు దళితవాడను వెంకటేష్ కు అప్పగించారు. మొత్తం 80మందికి పైగా లబ్ధిదారులకు 4.90లక్షల రూపాయలు సోమవారం ఉదయం పంపిణీ చేయాల్సి ఉండగా ఆ డబ్బు తీసుకొన్న వెంకటేష్ పంపిణీ చేయకుండా పరారైనట్లు అధికారులు నిర్ధారించారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చామని.ఈ విషయంపై ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీఓ వెల్లడించారు. లబ్ధిదారులకు పింఛను పంపిణీకి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## పుట్లూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న 98వ అన్నదాన కార్యక్రమం



**అనంతపురం :**పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 98వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా కొనసాగుతుందని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన ఆలయ కమిటీ సభ్యులు తెలి పారు మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 98వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగి నది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నదని. దాతలు కొంతమంది సహకరించి ఈ కార్యక్రమానికి ఘనంగా కొనసాగే తట్టు చూస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు,ఎం వి సుబ్బయ్య, మానుకిందోళ్ళ వెంకటేష్ మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగ స్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందని సింగనమల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కుందు శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు మండ కేంద్రానికి వివిధ గ్రామాల నుండి రైతులు వ్యవసాయ కూలీలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సహకరిస్తున్నారని తెలిపారు.

## ప్రగడవరం గ్రామంలో ఒక మహిళ వద్ద నాటు సారా స్వాధీనం అరెస్టు చేసిన ప్రొబి షన్అధికారులు



**ఏలూరు జిల్లా :** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియుఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %ం% ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో , ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది ప్రగఢవరం గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా వేముల కోటేశ్వరమ్మ వద్ద నుండి (01) లీటరు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది ఈ దాడులలోస్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు.

## బోగోల్లో పడమటి వీధిలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక కుంకుమ పూజలు



**ఏలూరు జిల్లా :**
లింగపాలెం మండలం బోగోలు గ్రామంలోని పడమట వీధిలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహ గ్రా మండపం వద్ద ప్రత్యేకంగా మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు మొనగాల చిన్నిలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సమీక్ష సమావేశంలో మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని





**అనంతపురం :**అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెలలో జరిగే ముఖ్యమంత్రి పర్యటన బహిరంగ సభ సూపర్ సిక్స్, సుపర్ హిట్ సభ ఏర్పాట్ల కోసం అనంతపురం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్, జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్ సవితమ్మ జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా జిల్లా కేంద్రంలో బహిరంగ సభ జరిగే రోజున భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించకుండా వేరే దారుల్లో మళ్లించాలని, అలాగే సభ విజయవంతం కోసం అందరూ పనిచేయాలని కోరిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

## సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి... శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్.



**ఏలూరు జిల్లా**
:చింతలపూడి పట్టణ ఆరోగ్య కేంద్రం లో జరిగిన అభివృద్ధి సంఘ సమావేశానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న ఆయన పట్టణ ఆరోగ్య కేంద్రానికి చైర్మన్ గా సొంగా యేసుపాదం ను నియమించారు, ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు ఏఎన్ ఎం.ఎల్, ఆశా వర్కర్ లతో ముఖాముఖీ నిర్వహించి ప్రజలకెక్కి వెళ్తున్నప్పుడు వాళ్ళ నుంచి వచ్చే స్పందన ఎలా ఉంది, మీ సమస్య లు ఏంటి అని అందరిని అడగడం జరిగింది, వైద్యాధికారి డా. గీత మాట్లాడుతూ.. మాకు హాస్పిటల్ కు కావాల్సిన బిల్డింగ్ లేదు, ఏర్పాటు చేయగలరు అని శాసన సభ్యులు వారిని అడగగానే కమిషనర్ గారు రెస్పాండ్ అయ్యి ఆల్రెడీ బిల్డింగ్ కావాల్సిన ఫండింగ్ వచ్చింది త్వరలో నూతన హాస్పిటల్ భవనం ఏర్పాటు చేస్తాము అన్నారు, గైనకాలజిస్ట్ లు కూడా ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారు, అని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఆయన మంత్రి వర్గంలో పని చేయడం నా అదృష్టం ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం :**ముఖ్యమంత్రి చంద్రబాబుని చూసి ఎన్నో నేర్చుకున్నానని ఆయన నాకు రాజకీయ గురువు లాంటి వారని ఎమ్మెల్యే పరిటాల సునీతఅన్నారు సీఎంగా చంద్ర బాబు 30ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు చంద్రబాబు స్ఫూర్తితోనే రాప్తాడు అభివృద్ధి చేస్తున్నామన్న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నేను ఐదేళ్ల పాటు మంత్రిగా పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి మూడు దశాబ్దాలైన సందర్భంగా ఆమె అనంతపురంలో సంబరాలు చేసు కున్నారు. తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తైందని.తెలుగు నేలపై 4 సార్లు సీఎంగా పనిచేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు ఇది రాసున్న రోజుల్లో ఎవరూ సాధించలేని ఘనత అన్నారు తన జీవితంలో ఎన్నో సంక్షోభాలు,అవరోధాలు ఎదుర్కొని నిలబడ్డారని పార్టీ కూడా ఎన్నో సంక్షోభాలు చూసినా ఆయన చాణిక్యతతో మళ్లీ విజ యాల్ని అందించారన్నారు. హైదరాబాద్ లాంటి మహానగరాని కి అంత కీర్తి ఉందంటే అది చంద్రబాబు ఘనతేనన్నారు.ఆరోజు హైటెక్ సిటీ నిర్మించకపోయి ఉంటే హైదరాబాద్ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. మొదటి నుంచి యువత కొత్త మార్గంలో వెళ్లేలా చూస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. చిన్నపిల్లాడి దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ చంద్రబాబే స్ఫూర్తిగా ఉంటారన్నారు.టెక్నాలజీతో ఏమైనా సాధించవచ్చని మొదటి నుంచి నమ్మారని.ఇప్పుడు వ్యవసాయంలోకి కూడా టెక్నాలజీని తీసుకొచ్చి కొంత పుంతలు తొక్కిస్తున్నారన్నారు.ఆ రోజు డ్రిప్పు, స్ప్రింక్లర్లను రాష్ట్రానికి పరిచయం చేశారని ఇప్పుడు డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే విధానాన్ని తీసుకొచ్చారన్నారు.ఇలా అనేక నిర్ణయాలు, అంశాలు ఆయన నుంచి స్ఫూర్తి పొందానన్నారు. తనను రాజకీయంగా ప్రోత్సహించిన ఆయన.ఏ కష్టం వచ్చినా వెన్నంటే నిలిచారన్నారు.రాజకీయాల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు గురువులాంటివారనిఎమ్మెల్యే సునీత అన్నారు.

## రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి సిపిఐ డిమాండ్



**తాడిపత్రి :**మండల కేంద్రంలోని నారాయణ స్వామి కాలనీలో సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సిపిఐ మండల కార్యదర్శి జూటూ రు మహమ్మద్ రఫీ అధ్యక్షతన రైతుల కోరికల దినోత్సవం సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఓబిరెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్ , సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు. పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యము లేదు అనిగొప్ప,గొప్పమాటలు చెప్పడం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన ఆ మాటలన్నీ నీటి మూటలుగా మారుతున్నాయి అందువలన రైతులు ప్రతియేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారు ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నది ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పైన పూర్తిగా దృష్టి పెట్టి రైతన్న డిమాండ్లను తక్షణమే అమలు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్టం 2022ను ఉపసంహ రించాలి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను రద్దు చేయాలి. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ల ప్రతి రైతుకు 20 వేల రూపాయలు సాగు సాయం వెంటనే అందించాలని, పంటలు నష్టపోయిన రైతులకు దరికే పంట నష్ట పరిహారం అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టాలు రూపొందించాలని ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ఆదినారాయణ యాదవ్, సిపిఐ నాయకులు నబి రసూల్, గడిడే శివన్న రామ సుబ్బారెడ్డి, సురేష్ వెంకట రమణయ్య, మాబు పీరా, రమేష్ పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం ఎమ్మార్పీఎస్ తాలూక అధికార ప్రతినిధి అనుంపల్లి రామన్నను పరామర్శించిన ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి నాయకులు



**అనంతపురం :**మందకృష్ణ మాదిగ కమిటీ అధికార ప్రతినిధి శెట్టూరు మండలం అనుంపల్లి రామన్నను పరామర్శించిన నాయకులుగత వారంరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని.సెట్టూరు నుండి కళ్యాణదుర్గం వెళ్తున్న సమయంలో వీధి కుక్కలు అకస్మాత్తుగా బైకు ముందుకు రావడంతో బైక్ అదుపుతప్పి ఆయన కిందపడినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఆయనకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే సహాయ సహకారాలు అందించి వైద్య సేవలు అందించారని ఈ సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మార్పీఎస్ నేతలు, మందకృష్ణ మాదిగకమిటీ సభ్యులు చురుకుగా .స్పందించారు.రామన్న నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరితగతిన కోలుకోవాలని కోరుతూ స్నేహపూర్వకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం సీనియర్ నాయకులు గోవిందప్ప.ఎంఎస్పి తాలూకా అధ్యక్షులు .తిప్పే స్వామి ఎమ్మార్పీఎస్ తాలూకా ఇన్చార్జీలు రాయుడు జాకీ. పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ.మందకృష్ణ మాదిగ ఆలోచనలకు కట్టుబడి ఉన్న రామన్న సామాజిక ఉద్యమాల కోసం ఎల్లప్పుడూ ముందుంటారని. ఇలాంటి విపరీత పరిస్థితుల్లో ఆయన ధైర్యం కోల్పోకుండా మాకు ఆదర్శంగా నిలుస్తున్నారు. త్వరగా కోలుకుని మళ్లీ ఉద్యమాలలో పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పేర్కొన్నారు.రామన్న ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు.ఆయన త్వరలోనే పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు

## ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ



**కర్నూలు :**విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 90 ఫిర్యాదులు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) కర్నూలు ఎమ్మెల్యే ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కుర్వ ఓం సుంకన్న రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, గీతానగర్ కు చెందిన అరుణ ఫిర్యాదు చేశారు.

2) వాన్ మెన్ లు , కాపీ పనులు చేసే వ్యక్తుల నుండి కర్నూలు కు చెందిన అష్రఫ్ భాషా చిట్టీ ల వ్యాపారం చేస్తూ రూ. 7 లక్షల 93 వేలు కట్టించుకుని మోసం చేశాడని కర్నూలు , వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన లక్ష్మీదేవి, హరికృష్ణ , పద్మావతి, వరలక్ష్మి, మహాలక్ష్మీ లు ఫిర్యాదు చేశారు.

3) నేను పెయింటింగ్ పని చేస్తున్నాను. కాస్ ఫౌండేషన్ పేరుతో కొంగనపాడు గ్రామంలో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు లో ఒక వ్యక్తి రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని కల్లూరు మండలం, ఉలిందకొండ గ్రామానికి చెందిన అశోక్ ఫిర్యాదు చేశారు.

4) సి. బెళగల్ మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ లో నా కుమారుడికి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి జొన్న గిరికి చెందిన రాజు రూ. 2 లక్షలు 50 వేలు తీసుకొని మోసం చేశాడని గుదూరు పట్టణం కు చెందిన ప్రభాకర్ ఫిర్యాదు చేశారు.

5) అప్పులు తీసుకున్నారు. కాని అప్పు చెల్లించకుండా కుమారుడు, చిన్న కోడలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని కర్నూలు, బాలాజీ నగర్ కు చెందిన బి.సి రామలింగం ఫిర్యాదు చేశారు.

6) కర్నూలు, బళ్ళారి చౌరస్తాలో ఉన్న టివిఎస్ క్రెడిట్ లో రూ. 2 లక్షల హ్యాండ్ లోన్ తీసుకున్నాను. మొత్తం 36 కంతులు కట్టాను. చివరి కంతు రూ. 7 వేల 5 వందలు ఏజెంట్ వంశీకృష్ణ కి ఇచ్చినా కూడా కట్టకుండా మోసం చేశాడని కర్నూలు , గనిగల్లీకి చెందిన షబ్బీర్ ఫిర్యాదు చేశారు.

7) మా నాన్న కు ఇద్దరు భార్యలు. చిన్న భార్య కుమారులైన మహేష్ ,రాజు, ప్రసాద్ లు కలిసి నా ఆస్తి ని కూడా ఆక్రమించుకోవాలని, దుర్భాషలాడి నా తల్లి ప్రమీల ను దారుణంగా కొట్టారని వారి పై చర్యలు తీసుకోవాలని క్రిష్ణగిరి మండలం, పులి చెర్ల గ్రామానికి చెందిన మధు ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ గారు హామీ ఇచ్చారు.

ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ , సిఐ లు పాల్గొన్నారు.

## మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్) మొదటి సంవత్సర విద్యార్థులకు ఎన్.సి.సి ఉపయోగాలు, కెరీర్ డెవలప్మెంట్ పై అవగాహన కార్యక్రమం



**మదనపల్లి :**మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్) మొదటి సంవత్సర విశ్వార్థుల కోసం యెన్.సి.సి యొక్క ఉపయోగాలు మరియు కెరీర్ డెవలప్మెంట్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరులోని 35-ఆంధ్ర బెటాలియన్ యెన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యెన్.వి మౌనిష్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ లోగనాథన్ పాల్గొన్నారు. కార్యక్రమం లో కల్నల్ యెన్.వి మౌనిష్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వం, బృంద స్ఫూర్తి మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడంలో యెన్. సి. సి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు, యెన్.సి.సి. లో పాల్గొనడం వ్యక్తిత్వ వికాసాన్ని పెంచడమే కాకుండా రక్షణ మరియు కార్పొరేట్ రంగాలలో గణనీయమైన కెరీర్ ప్రయోజనాలను అందిస్తుంది అని ఆయన అన్నారు. యెన్.సి.సి క్యాడెట్లు రక్షణ సేవలలో ప్రత్యేక కోటాలు, స్కాలర్షిప్లు, నాయకత్వ శిక్షణ, సాహస శిబిరాలు మరియు సామాజిక సేవా కార్యకలాపాలు వంటి అవకాశాల నుండి ప్రయోజనం పొందుతారని, ఇవి వారి వృత్తిపరమైన వృద్ధికి విలువను జోడిస్తాయనిఅన్నారు.బాధ్యతాయుతమైన పౌరులుగా మరియు దేశ భవిష్యత్తు నాయకులుగా మారడానికి యెన్.సి.సి ని ఒక మార్గంగా విద్యార్థుల కు ఒక మంచి అవకాశం అన్నారు. సాంకేతికంగా సమర్థులైన మరియు సామాజికంగా బాధ్యతాయుతమైన ఇంజనీర్లను తయారు చేయాలనే దాని దార్శనికతలో భాగంగా యెన్.సి.సి కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించడంలో ఇన్స్టిట్యూట్ కట్టుబడి ఉందని మిట్స్ యాజమాన్యం ఎల్లప్పుడు ముందు ఉంటుందని, విద్యార్థులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. రక్షణ వృత్తులు, ప్రభుత్వ సేవలు మరియు బహుళజాతి పరిశ్రమలకు యెన్.సి.సి ని ఒక మార్గంగా తీసుకోవాలని, ఉద్యోగ అవకాశాలను మరింత బలోపేతం చేసే స్పెషలైజేషన్, రిజర్వ్ కోటాలు మరియు శిక్షణ అవకాశాల లభ్యతను కూడా వక్తలు ఈ కార్యక్రమం లో ప్రస్తావించారు. ఈ కార్యక్రమం లో యెన్.సి.సి లెఫ్టినెంట్ నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ చిత్తూరులోని 35-ఆంధ్ర బెటాలియన్ కు మరియు తిరుపతిలోని యెన్.సి.సి గ్రూప్ ప్రధాన కార్యాలయము వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.


# డివిలియర్స్ టాప్ 5 లిస్ట్‌లో విరాట్‌కు నో ప్లేస్

సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్- టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్‌లో బెస్ట్ ఫ్రెండ్స్. ఈ ఇద్దరూ అనేక సంవత్సరాలు ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి కలిసే ఆడారు. వ్యక్తిగతంగానూ ఏబీడీ- విరాట్‌కు మంచి అనుబంధం ఉంది. బహిరంగంగా ఏబీడి ఇప్పటికే అనేకసార్లు విరాట్ ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ అని కొనియాడాడు. కానీ తాజాగా తన టాప్ 5 బెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో మాత్రం విరాట్‌కు స్థానం కల్పించలేదు. తాను చూసిన అత్యుత్తమ క్రికెటర్లలో విరాట్ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. మరి ఏబీడి చెప్పిన బెస్ట్ క్రికెటర్లు ఎవరంటే ఏబీ డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో 14ఏళ్లపాటు ఆడాడు. తన కెరీర్‌లో అనేకమంది లెజెండ్స్‌తో కలిసి ఆడాడు. అయితే ఏబీడి రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో తన టాప్- 5 క్రికెటర్ల గురించి చెప్పాడు. ఈ జాబితాలో సౌతాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కలీస్, ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ ఆండ్రూ ఫ్లింటాఫ్, ఆసీస్ స్టార్ షేన్ వార్న్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్, మహ్మద్ ఆసిఫ్ పేర్లు చెప్పారు.అయితే విరాట్ కోహ్లీ పేరు లేకుండా డివిలియర్స్ తన టాప్- 5 ప్లేయర్ల లిస్ట్ చెప్పేశాడు. ఈ లిస్ట్‌లో విరాట్ కోహ్లీకి అతడు స్థానం కల్పించని విషయాన్ని మర్చిపోయాడు. ఈ విషయాన్ని తర్వాత ఆదిల్ రషీద్ గుర్తు చేయడంతో ఏబీ డివిలియర్స్ సారీ చెప్పాడు'జాక్వెస్ కలీస్, ఆండ్రూ ఫ్లింటాఫ్, మహ్మద్ ఆసిఫ్, షేర్ వార్న్, సచిన్ తెందూల్కర్. ముఖ్యంగా తెందూల్కర్ బ్యాటింగ్ చూడ్డానికి చాలా అద్భుతంగా ఉంటుంది. జాక్వెస్ కలీస్ బెస్ట్ ఆల్‌రౌండర్. మహ్మద్ ఆసీఫ్ మంచి పేసర్. అలాగే షేన్‌వార్న్ బౌలింగ్ ఆడటాన్ని నేను బాగా ఆస్వాదిస్తాను. అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడు కూడా ఇబ్బంది పడలేదు. ఆండ్రూ ఫ్లింటాఫ్ గొప్ప ఆటగాడు. అతడు ఎడ్జ్‌బాస్టన్‌లో కలీస్‌కు వేసిన యార్కర్ గ్రేట్. అది నేను చూసిన బంతుల్లో దీ బెస్ట్" అని డివిలియర్స్ అన్నాడు.ఇటీవల ముగిసిన 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో డివిలియర్స్, సౌతాఫ్రికా విజేతగా నిలవడంలో కీలకంగా వ్యవహరించాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఫైనల్‌లో ఏకంగా సెంచరీతో రఫ్ఫాడించాడు. కేవలం 60 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ఈ టోర్నీలోనే డివిలియర్స్ మూడో సెంచరీ కావడం గమనార్హం. ఫైనల్‌లో 196 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 16.5 ఓవర్లలో 9 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది.ఈ ఈవెంట్‌లో డివిలియర్స్ అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు.



# 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన బాక్సింగ్ మ్యాచ్

## 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్



క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్‌గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్‌లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్ మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్‌లో బాక్సింగ్ రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్. బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకెక్కించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు.ఈ గేమ్‌లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు.1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్‌లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు. ఒకొకటిగా రౌండ్స్ పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హెూరాహెూరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్‌ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు.జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు.ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరా డటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్‌గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.



# ఫిట్‌నెస్ టెస్టు పాసైన రోహిత్ శర్మ


టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ ఫిట్‌నెస్ టెస్టు క్లియర్ చేశారు. %దీజజ×% బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తాజాగా నిర్వహించిన ప్రీ-సీజన్ ఫిట్‌నెస్ టెస్టులో రోహిత్, గిల్ పాసయ్యారు. ఈ ఇద్దరితోపాటు యశస్వీ జైస్వాల్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్ కూడా ఫిట్ నెస్ టెస్టులో పాసైనట్లు తెలుస్తోంది. ఈ ఫిట్‌నెస్ టెస్టింగ్‌లో యోయో టెస్టుతోపాటు %ఐశూ% స్కాన్ ఫిట్‌నెస్ కూడా పాసయ్యారు. యోయో ఫిట్‌నెస్ కోసం కాగా, %ఐశూ% స్కాన్ ఎముకల బలాన్ని పరీక్షిస్తుంది. యోయో సమయంలోనే ఈ పరీక్ష కూడా కంప్లీట్ అయ్యింది.దీంతో ఈ ప్లేయర్లకు 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌కు లైన్ క్లియర్ అయ్యింది. రోహిత్, శార్దుల్ ఠాకూర్ మినహా, మిగిలిన ఆటగాళ్లు త్వరలోనే ఆసియా కప్ కోసం దుబాయ్‌కు ప్రయాణం కానున్నారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఇక రోహిత్ టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కారణంగా అతడు మరికొద్ది రోజులు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లోనే ఉండనున్నాడు. అయితే, జ్వరం కారణంగా శుభ్‌మన్ గిల్ ఇటీవల దులీప్ ట్రోఫీ నుంచి వైదొలిగాడు. జ్వరం కారణంగా టోర్నీ ప్రారంభానికి ముందే దూరమయ్యాడు. దీంతో గిల్‌కు ఫిట్‌నెస్ పరీక్ష క్లియర్ చేయడం కీలకం అయ్యింది. ఈ క్రమంలోనే తాజాగా ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఈ టెస్టు క్లియర్ అవ్వడంతో గిల్ ఆసియా కప్‌లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో గిల్ వైస్ కెప్టెన్ హెూదాలో బరిలోకి దిగనున్నాడు.ఇక జైస్వాల్, వాషింగ్టన్ సుందర్ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నీలో స్టాండ్ బై ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. వీళ్లు దుబాయ్‌కు వెళ్లనున్నారు. ఇక దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్‌తో సెప్టెంబర్ 4న జరగనున్న సెమీఫైనల్లో ఠాకూర్ వెస్ట్ జోన్‌కు నాయకత్వం వహించనున్నాడ్ను.మరోవైపు రోహిత్ శర్మ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పడంతో వన్డేల్లోనే ఆడనున్నాడు. ఈ క్రమంలో భారత్ ఆక్టోబర్ లో ఆసీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమ్ఇండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ బరిలోకి దిగే అవకాశం ఉంది.

# భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయం



ఐసీసీ మేజర్ టోర్నీల్లో ఒకటైన ఆసియా కప్ ఈ సెప్టెంబర్ 9న ప్రారంభం అవుతుంది. మొదటి మ్యాచ్ ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరుగుతుంది. టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న షెడ్యూల్ చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తమ తొలి మ్యాచ్‌లో పటిష్ట భారత జట్టును ఢీకొట్టనుంది. గ్రూప్ ఎలో భారత జట్టుతో పాటు పాకిస్తాన్, ఒమన్, యుఎఈ ఉన్నాయి. ఈసారి 8 జట్లు ఉండటంతో ఆసియా కప్ లో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. అయితే పాక్ నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయమని భావించడానికి 3 కారణాలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్ అయ్యాడు. గంభీర్ కోచ్‌గా వన్డేలు, టెస్టులు ఎలాగులున్నా టీ20ల్లో మాత్రం టీమిండియా రఫాండించేస్తుంది. ప్రత్యర్థి ఎవరు అని చూడకుండా వరుస విజయాలు అందుకుంది. ఒక యువ టీ20 జట్టును గంభీర్ తయారు చేస్తున్నాడు. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. టీ20 ప్రపంచ కప్ తర్వాత, భారత క్రికెట్ జట్టు వరుసగా 5 టీ20 సిరీస్‌లను సాధించింది. 2024లో జింబాబ్వే పర్యటన నుంచి ఇప్పటివరకు భారత్ కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓడిపోయింది. ఈ రికార్డులే ఏడాది నుంచి పొట్టి ఫార్మాట్లో భారత్‌కు తిరుగులేదని నిరూపిస్తున్నాయి. టీ20 ర్యాంకింగ్‌లో భారత్ ప్రస్తుతం నంబర్-1 స్థానంలో ఉంది. గత ఏడాది టీ20 ప్రపంచ కప్ గెలిచింది. మరోవైపు ఆసియా కప్ డిఫెండింగ్ ఛాంపియన్ భారత్. జట్టులో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నాడు. టీ20లలో ఆసియా కప్ నంబర్-1 బౌలర్ అతడు. అదే సమయంలో, బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. హార్దిక్ పాండ్యా ప్రపంచ నంబర్ వన్ టీ20 ఆల్ రౌండర్. జట్టులో సగానికి పైగా టీ20 స్పెషలిస్టులు, వరల్డ్ లో టాప్ 5 ర్యాంకుల్లో ఉన్న ఆటగాళ్లు ఉంటే భారత్ ఆసియా కప్ గెలిచే అవకాశాలు చాలా ఎక్కువ.శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి టాప్ ఆటగాళ్లను ఎంపిక చేయకపోయినా ప్రపంచంలోని టాప్ ప్లేయింగ్ 11 భారత్ వద్ద ఉంది. శుభ్‌మన్ గిల్ ఏడాది తరువాత జట్టులోకి వచ్చాడు. గిల్, అభిషేక్ శర్మ రైట్ లెఫ్ట్ కాంబినేషన్ ఓపెనింగ్ చేస్తే, ఆ తర్వాత తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వంటి హిట్టర్స్ ఉన్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ లాంటి ఆల్ రౌండర్లు ఉన్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలకం కానున్నాడు. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా వంటి టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారు. వారితో పాటు స్పిన్ విభాగంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. ఈ ఇద్దరూ ఏ క్షణంలోనైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. ఈ ఆటగాళ్లతో బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ తయారు చేయవచ్చు.

# లలిత్ మోదీపై హర్భజన్ సింగ్ ఫైర్!



ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 18 ఏళ్ల క్రితం జరిగిన ఘటనను మళ్లీ ఎందుకు గుర్తు చేస్తున్నారని ప్రశ్నించాడు. దీని వెనుక స్వార్థపూరిత ఉద్దేశం ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ అరంగేట్ర సీజన్(2008)లో మాజీ పేసర్ శ్రీశాంత్, హర్భజన్ సింగ్ మధ్య చోటు చేసుకున్న చెంపదెబ్బ ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ మోదీ తాజాగా విడుదల చేశాడు.ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న లలిత్ మోదీ.. 18 ఏళ్ల సీక్రెట్‌గా ఉన్న వీడియోను బయటపెట్టాడు. ఐపీఎల్ టోర్నీ భవిష్యత్తు నేపథ్యంలో ఈ వీడియోను బయటకు రాకుండా చేయాలని అప్పట్లో నిర్ణయించారు. కానీ లలిత్ మోదీ తాజాగా వెలుగులోకి తేవడంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. శ్రీశాంత్ చెంపపై హర్భజన్ సింగ్ కొట్టడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపించింది.తాజాగా ఈ వీడియోపై స్పందించిన హర్భజన్ సింగ్.. మరిచిపోయిన ఘటనను మళ్లీ గుర్తు చేయాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. 'ఈ వీడియో లీకైన విధానం తప్పు. ఇలా చేయాల్సింది కాదు. దీని వెనుక వారి స్వార్థపూరిత ఉద్దేశం ఉంది. 18 ఏళ్ల క్రితం జరిగిన ఆ ఘటనను అంతా మర్చిపోయారు. కానీ మళ్ళీ గుర్తు చేసే ప్రయత్నం చేశారు. ఆ ఘటన గురించి తలుచుకుంటే నాకు బాధగా ఉంటుంది. ఆటగాళ్లు భావోద్వేగాలకు గురవ్వడం సహజం. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. అయితే ఆ రోజు నేను అలా ప్రవర్తించాల్సింది కాదు.

# భారత క్రికెట్‌కు రూ. 7 వేల కోట్ల నష్టం!

## ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో నష్టాలబాట

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో భారత క్రికెట్‌కు భారీ నష్టం వాటిల్లనుంది. దాదాపు రూ. 7 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోనుంది. ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు కారణంగా ఫాంటసీ స్పోర్ట్స్ సంస్థలు, ఆన్‌లైన్ మనీ-బేస్డ్ గేమ్ యాప్స్ పూర్తిగా తమ కార్యకలపాలను నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ గేమింగ్ సంస్థల నుంచే భారత క్రికెట్‌కు భారీగా ప్రకటనలు వచ్చాయి. కానీ తాజా బిల్లు కారణంగా ఆ ఆదాయాన్ని పూర్తిగా కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ బిల్లు కారణంగా బ్రాడ్‌కాస్టర్లు, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫా మ్స్ తీవ్రంగా దెబ్బతింటాయని అడ్వర్టైజింగ్ రంగం నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బిల్లు కారణంగా ఈ రంగమే అతిపెద్ద సవాల్ ఎదుర్కొనుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ బిల్లు కారణం గా టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11 బీసీసీఐతో ఉన్న రూ. 358 కోట్ల ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఐపీఎల్‌కు స్పాన్సర్‌షిప్ చేస్తున్న మై 11 సర్కిల్‌తో కుదిరిన రూ. 625 కోట్ల ఒప్పందం కూడా రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి.




## 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి
# సరికొత్త పోస్టర్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు (సెప్టెంబరు 2) సందర్భంగా అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ప్రత్యేక పోస్టర్‌తో పాటు తన అభిమాన హీరోకు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కల్యాణ్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ హరీశ్ శంకర్ ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు.. నా సోదరుడు, నా స్ఫూర్తి, నా హీరో.. ఒకే ఒక్క పవర్ స్టార్ పవన్ కల్యాణ్" అంటూ ట్వీట్ చేశారు. దీనికి జతగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌కు, "ఆయన్ను నేను ఇలా చూడాలనుకుంటున్నాను.. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా" అని క్యాప్షన్ జోడించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. తాజా పోస్టర్‌లో పవన్ కల్యాణ్ లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉండటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. పుట్టినరోజున అభిమాన హీరో సినిమా నుంచి వచ్చిన ఈ అప్‌డేట్‌తో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

# గామా పురస్కారాలు... బెస్ట్ యాక్టర్ గా అల్లు అర్జున్

## దుబాయ్‌లో గామా అవార్డ్స్ 2025 ఘనంగా నిర్వహణ

### "పుష్ప 2" సినిమాకు నాలుగు ప్రధాన విభాగాల్లో అవార్డులు
### ఉత్తమ దర్శకుడుగా సుకుమార్ కు అవార్డు

టాలీవుడ్‌కు ప్రత్యేక గౌరవాన్ని తెచ్చే గామా 2025 వేడుక ఈ సంవత్సరం ఎంతో ఘనంగా జరిగింది. కెయిన్ ఫ్రా ప్రాపర్టీస్ అండ్ వైభవ్ జ్యువెలర్స్ సమర్పణలో దుబాయిలోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో ఈ 5వ ఎడిషన్ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అనేకమంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు.ఈ సంవత్సరం గామా అవార్డ్స్‌లో "పుష్ప 2: ది రూల్" సినిమా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రం ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సంగీత దర్శకుడు సహా నాలుగు ప్రధాన అవార్డులను సొంతం చేసుకుంది.

"పుష్ప 2"లో తన అద్భుత నటనకుగాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. దర్శకుడు సుకుమార్ ఉత్తమ దర్శకుడిగా అవార్డును అందుకున్నారు. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసినందుకు ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డును పొందారు.

**గామా అవార్డు గ్రహీతలు:**

గామా ఉత్తమ చిత్రం 2024 పుష్ప 2 ది రూల్ (మైత్రీ మూవీ మేకర్స్, యలమంచిలి రవి, నవీన్ యెర్నేని)
ఉత్తమ నటుడు అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ దర్శకుడు సుకుమార్ (పుష్ప 2)
ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప 2)
ఉత్తమ నిర్మాతలు అశ్వినీ దత్, ప్రియాంక దత్, స్వప్న దత్ (కల్కి 2898%ూాణ)



**సంగీత విభాగాల్లో గెలుచుకున్న వారు:**

నేపథ్య గాయకుడు (పురుషులు) అనురాగ్ కులకర్ణి (గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి)
నేపథ్య గాయని (మహిళలు) మంగ్లీ (ఫ్యామిలీ స్టార్)
గీత రచయిత రామజోగయ్య శాస్త్రి (దేవర)

**ప్రత్యేక పురస్కారాలు:**

జీవిత సాఫల్య పురస్కారం అశ్వినీ దత్
గ్లోబల్ కమెడియన్ అవార్డు బ్రహ్మానందం
ఫ్యాన్స్ ఫేవరెట్ స్టార్ ఊర్వశీ రౌటెలా
ప్రామిసింగ్ యాక్టర్ సత్యదేవ్ (జీబ్రా)

**రైజింగ్ టాలెంట్ గుర్తింపు:**

ఉత్తమ డెబ్యూ దర్శకుడు యదు వంశీ (కమిటీ కుర్రాళ్ళు)
ఉత్తమ డెబ్యూ నటి (ఫిమేల్) నయన్ సారిక (ఆయ్, క)
ప్రామిసింగ్ యంగ్ యాక్టర్స్ రోషన్, శ్రీదేవి, మానస వారణాశి

ఈ కార్యక్రమానికి ఏ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్, కోటి వంటి ప్రముఖులు జ్యూరీ చైర్‌పర్సన్స్‌గా వ్యవహరించడం విశేషం.


గామా అవార్డ్స్ ద్వారా కొత్త టాలెంట్‌కు గుర్తింపు లభించడమే కాకుండా, టాలీవుడ్ స్థాయి అంతర్జాతీయంగా మరింత పెరుగుతోందనడానికి ఈ వేడుక ఒక సూచనగా నిలిచింది.

## మళ్లీ వైరల్ అవుతున్న అదితి రావు వివాదాస్పద వ్యాఖ్యలు



సోషల్ మీడియాలో ఎప్పుడు ఎలాంటి వీడియోలు వైరల్ అవుతాయో ఊహించడం కష్టం. కొన్ని సార్లు సెలబ్రిటీలు చిన్న విషయాన్ని గురించి మాట్లాడినా ఆ వ్యాఖ్యలు వైరల్ అవుతాయి. ఎలాంటి వివాదం లేకున్నా కూడా కొన్ని సార్లు ఆ వ్యాఖ్యలను వివాదాస్పదం చేసే విధంగా వైరల్ అవుతాయి. ఎంతో మంది హీరోలు, హీరోయిన్స్ పొరపాటున అన్న మాటలు వైరల్ అయ్యాయి. కొన్ని సార్లు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిన సందర్భం కూడా వస్తుంది. ఎంతో మంది హీరోలు హీరోయిన్స్ సోషల్ మీడియా ద్వారా ఏదో ఒక వ్యాఖ్య కారణంగా వైరల్ కావడం అనేది మనం చూస్తూనే ఉంటాం. అయితే వారు చేసిన వ్యాఖ్యలు నెలలు దాటిన తర్వాత వైరల్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు అదితి రావు హైదరి విషయంలో ఇలాగే జరుగుతోంది. మర్డర్ 3 ప్రమోషన్‌లో.. 2013లో వచ్చిన మర్డర్ 3 సినిమా సమయంలో అదితి రావు హైదరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు ఆ వ్యాఖ్యలు ఎందుకు వెలుగులోకి వచ్చాయి అని ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో సోషల్ మీడియా ఈ స్థాయిలో లేదని చెప్పాలి. అందుకే అప్పుడు అదితి చేసిన వ్యాఖ్యల ఇంపాక్ట్ ఎక్కువ లేదు. కానీ ఇప్పుడు మాత్రం ఆ వ్యాఖ్యలను చాలా మంది సీరియస్‌గా తీసుకుంటున్నారు. కొందరు ఆ వ్యాఖ్యలపై సానుకూలంగా స్పందిస్తూ ఉంటే, కొందరు మాత్రం అదితి యొక్క అహంకారపు వ్యాఖ్యలు అంటూ విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి చాలా రకాలుగా అదితి రావు హైదరి వ్యాఖ్యలను ట్రోల్ చేసిన వారు ఉన్నారు.

## అనుష్క ఒక్క పోస్ట్.. అటెన్షన్ వచ్చేసింది..!



ఘాటి సినిమా పూర్తి చేసిన అనుష్క ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనట్లేదన్న డిజప్పాయింట్ ఫ్యాన్స్ లో ఉంది. అనుష్క బయటకు రాకపోవడానికి ఒకటి కాదు చాలా రీజన్స్ ఉన్నాయని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ కోసం వస్తే అసలేమాత్రం సంబంధం లేని విషయాల గురించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు సినిమాల గ్యాప్ కి రీజన్, ఆమె లుక్స్ పై కామెంట్ ఇలా ప్రతి ఒక్కటి అనుష్క కు చాలా డిస్ కంఫర్ట్ ఫీలింగ్ తెప్పిస్తాయని తెలుస్తుంది. అందుకే అనుష్క సినిమా కోసం ఎంత కష్టమైన పడతా ఎన్ని రోజులైనా షూటింగ్ చేస్తా కానీ ప్రమోషన్స్ మాత్రం నా వల్ల కాదనేస్తుంది. ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని.. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని అందరు అనుకుంటున్న ఇలాంటి టైం లో అనుష్క తన సోషల్ మీడియా ద్వారా ఒక స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. ఏ.ఐ తో చేసిన ఒక వీడియో అనుష్క దాకా వెళ్లింది. ఘాటి వస్తుంది అందరు అలర్ట్ అవ్వండంటూ అనుష్క ఫ్యాన్స్ దాన్ని రూపొందించారు.

## రామ్ గోపాల్ వర్మ ఒక సైతాన్: జగపతిబాబు



తెలుగు సినీ పరిశ్రమలోని ఇద్దరు సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా ఒకే వేదికపై సందడి చేశారు. విలక్షణ నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోకు వీరిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకరిని 'డెవిల్', మరొకరిని 'యానిమల్' అంటూ జగపతి బాబు చేసిన వ్యాఖ్యలు ఈ షోపై అంచనాలను పెంచుతున్నాయి.షోలోకి రామ్ గోపాల్ వర్మను ఆహ్వానిస్తూ, "అందరికీ ఆయన ఆర్జీవీ అయితే, నాకు మాత్రం సైతాన్" అంటూ జగపతి బాబు పరిచయం చేయడం అందరినీ ఆకట్టుకుంది. దీనికి వర్మ నవ్వుతూ స్పందించారు. "ప్రేక్షకుల కోసం ఎప్పుడు సినిమా తీస్తారు?" అని జగపతి బాబు ప్రశ్నించగా, "నా జీవితంలో నేను నేర్చుకున్నది ఒక్కటే.. ఏం చెప్పినా ఎవరూ వినరు" అంటూ ఆర్జీవీ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. ఆ తర్వాత షోలోకి సందీప్ రెడ్డి వంగాను ఆహ్వానించిన జగపతి బాబు, ఆయనకు బహుమతిగా ఒక వోడ్కా బాటిల్‌ను అందించారు. ఇది చూసిన ఆర్జీవీ, "నాకెందుకు ఇవ్వలేదు? సందీప్ పెద్ద డైరెక్టర్... నేను కాదు అని ఇవ్వలేదా?" అంటూ సరదాగావ్యాఖ్యానించారు. దీనిపై జగపతి బాబు స్పందిస్తూ, "మీ ఇద్దరినీ చూస్తుంటే ఒక డెవిల్, ఒక యానిమల్‌ను ఒకే ఫ్రేమ్‌లో చూస్తున్నట్లు ఉంది" అని అనడంతో నవ్వులు పూశాయి.సంభాషణ మధ్యలో, "మనం ఇద్దరం క్లాస్‌మేట్స్ అయితే ఎలా ఉంటుంది?" అని సందీప్ రెడ్డి అడగ్గా, "అలా అయితే మనలో ఎవరో ఒకరు అమ్మాయిగా పుట్టాలి" అని ఆర్జీవీ వెంటనే కౌంటర్ ఇచ్చారు.